1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం ఫిబ్రవరి 09, 2025 www.navatelangana.com



మిర్చి రైతు.. విలవిల

- తెగుళ్లతో తగ్గిన పంట దిగుబడి
- ఎర్ర బంగారానికి భారీగా తగ్గినధర
- రైతుల గుండెల్లో గుబులు
- పెట్టుబడులు కుడా అంతంత మాత్రమే
- పెద్దవూరలో 5,350 ఎకరాలు మిర్చి సాగు

మిర్చి
పంటకు వరుస తెగుళ్లు మిరప రైతులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు పెట్టుబడులు విపరీతంగా పెట్టారు. వేసిన దగ్గర నుంచి కోతలు వరకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. మిరప సాగుకు మందులు, కూలీలు, విత్తనాలు అన్ని కలుపుకొని ఎకరానికి లక్షకు పైగా ఖర్చు వచ్చింది. పంట దిగుబడి తగ్గింది. దీనికి తోడు మిర్చి ధరలు పడిపోవడంతో పెట్టుబడి కూడా వెళ్లని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండలంలో మిర్చి కోతలు ప్రారంభమయ్యాయి. ఐదు నెలల క్రితం సాగుచేసిన మిర్చి మొదటి కోతలు ఆరంభమయ్యాయి. గతేడాది జూలై నెలకు ఆగస్టు మొదటి వారంలో సాగుచేసిన మిర్చి తోటలో ఐదు నెలల వరకు ఎలాంటి చీడపీడలు ఆశించకుండా ఏపుగా పెరిగాయి. మంచి దిగుబడులు వస్తాయని రైతులు ఎంతగానో ఆశపడ్డారు. కానీ వరుస తెగుళ్ల మిరప రైతులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు పెట్టుబడులు విపరీతంగా పెట్టారు. వేసిన దగ్గర నుంచి కోతలు వరకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. మిరప సాగుకు మందులు, కూలీలు, విత్తనాలు అన్ని కలుపుకొని ఎకరానికి లక్షకు వరకు ఖర్చు వచ్చింది.మిర్చికి తెగుళ్ల సోకి తీవ్రంగా రైతులు నష్టపోయారు. దిగుబడులు మాత్రం ఎకరానికి 8 క్వింటాలకు లోపే వస్తుండడం, దీనికి తోడు ధరకూడా తగ్గడంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మండలంలో బట్టుగూడెం లో అత్యధికంగా 600 ఎకరాలు, పెద్దవూర పంచాయతీ లో 400,గర్నెకుంట 330,నయినవాణికుంట తండా లో 250 ఎకరాలు, వెల్మగూడెం, కుంకుడు చెట్టు తండా, చలకుర్తి, పర్వేదుల, ఉట్లపల్లి గ్రామాల్లో ఒకొక్క గ్రామం లో 380 ఎకరాలు మిర్చి సాగుచేశారు.పండించిన పంటకు ధర కూడా స్థిరంగా లేక పోవడంతో అన్నదాతలు కలవరానికి గురవుతున్నారు. కింటా మిరప ప్రస్తుతం జెండా పాటగా ధర 14,000 లు ఉన్నప్పటికీ గ్రామాల్లో మాత్రం క్వింటాకు 11,500 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. క్వింటా మిరపకాయలు కోతలకు రూ.3000 ఖర్చు వస్తుంది. పెట్టుబడి కూలీలు కోత ఖర్చులను కలిపితే సాగుకు చేసిన అప్పులు తీరే పరిస్థితి లేదని రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం పండించిన పంటకు స్థిరంగా గిట్టుబాటు ధర కల్పిస్తే కొంతమేరకైనా బయటపడతామని రైతులు ఆశిస్తున్నారు.

ఇతర మండలాల నుంచి కూలీలు వలస

మండలంలో 5,350 ఎకరాల్లో మిరప తోటలు సాగు చేశారు. తేజస్విని సన్న రకాలు, లావు రకాలు సాగు చేశారు. మండలంలో సన్నరకాలకే ఎక్కువగా సాగు చేశారు. ఈ ఏడాది రబీ వరి నాట్లు ఓపక్క ముమ్మరంగా జరుగుతున్నాయి. వరి నాట్లకు కూలీల వెళ్లడం వల్ల మండలం లో మిర్చి కోతలు కూలీల కొరత ఏర్పడింది. దీంతో రైతులు ఇతర మండలాల నుంచి కూలీలను పిలిపించుకుంటున్నారు. ఆటో కిరాయి ఒక రోజుకు దూరాన్ని బట్టి 1800 లనుంచి 2500 ల వరకు తీసుకుంటున్నారు. అంతే గాక మేస్త్రి ఖర్చులు అదనంగా రోజుకు 500 లు ఇవ్వాల్సి వస్తుంది.రోజు కూలీలకు కూలి డబ్బులు, ఆటో డబ్బులు అప్పులు తెచ్చి ఇస్తున్నామని మిర్చి రైతులు వాపోతున్నారు. అయినా ధరమాత్రం పెరగడం లేదని ఆందోళన చెందుతున్నారు.

తాలు కంటే అధ్వానంగా అసలు ధర



పోయిన ఏడాది తాలుపంటకు పలికిన ధర కూడా ఈ సంవత్సరం నాణ్యమైన పంటకు పలకడం లేదు. ఈ ఏడాది దాదాపు 9 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాను. ఎకరానికి లక్షకు పైగా పెట్టుబడి ఇప్పటివరకు పెట్టాను. ఈసారిపంట దిగుబడి సైతం తగ్గింది కనీసం క్వింటాల్ రూ.18,000 పలికితే పెట్టుబడులు పూడే అవకాశం ఉంటుందని కానీ మార్కెట్లో రోజురోజుకు మిర్చి ధర తగ్గడంతో చాలా బాధగా ఉంది.ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలి.

కత్తిపద్మ రైతు -బట్టుగూడెం

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి



నేను 7 ఎకరాలు మిర్చి పంట సాగు చేశాను..ఇంకా మిర్చి కోతకు రాలేదు., ఇప్పటి వరకు 7 లక్షలు పెట్టుబడి పెట్టాను.పంట అంతంత మాత్రంగానే వుంది. ఇంకా 05 లక్షల వరకు పెట్టుబడి పెట్టాలి. కానీ ప్రస్తుతం ఉన్న మార్కెట్లో మిర్చికి ధరలేదు. మార్కెట్కు తీసుకువచ్చిన నెంబర్ వన్ మిర్చి క్వింటాకు 12,500 మాత్రమే పలికింది. పంట నాణ్యతఉన్న వ్యాపారులు మంచి ధర పెట్టడం లేదు.

రైతు కర్నాటి లక్ష్మారెడ్డి.. పెద్దవూర



10న చలో ఇందిరాపార్కును జయప్రదం చేయండి

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని దాని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా వివక్ష చూపిందని ఆరోపించారు. బడ్జెట్లో చర్చలకు రాయితీలు కల్పించి పేదల సంక్షేమంలో కోతలు పెట్టారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన చట్టబద్ధత కల్పించే విధంగా అసెంబ్లీలో బిల్లు పెట్టాలన్నారు. 42శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయిస్తామని చెప్పారని ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామస్తులను సమీకరించి ఉద్యమాలు చేయాలని కోరారు. పోటీ చేసే గ్రామాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. 10న జరిగే ఇందిరాపార్కు ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగు నీరు అందించాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి పంటకు సాగు నీరు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. వజీరాబాద్ మేజర్ ద్వారా విడుదల చేసిన నీరు వారబంధీల వారీగా నిలిపివేయడం మూలాన కేనాల్ టైల్ చివరిలో ఉన్న గ్రామాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలసి వజీరాబాద్ మేజర్ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారబంధిల కారణంగా మైనర్ కాల్వలు అధికంగా ఉండటం మూలాన నీరు చివరి వరకు అందడం లేదన్నారు. వారబంధీలని నిలిపివేయాలని ఉన్నత అధికారులతో మాట్లాడాలని అధికారులకు ఆదేశించారు. అలాగే కాలువల్లో పేరుకు పోయిన చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ప్రతీ ఒక్క రైతుకి నీరు అందేలా ప్రతీ ఎకరాకు నీరు వచ్చేలా నీటిని విడుదల చేయిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మిర్యాలగూడ

గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్,మల్లం మహేష్ కోరారు.శనివారం మిర్యాలగూడలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సమాజంలో కొంతమంది యువత డ్రగ్స్,మాదకద్రవ్యాలకు బానిసగా మారి మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు.చెడు మార్గంలో వెళ్ళి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.డ్రగ్స్ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన అనేక శారీరక మానసిక ఇబ్బందులకు గురి కావడంతో పాటు మత్తులో బాలికలు,యువతులతో పాటు యువకులపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడి చిన్న వయసులో జైలు జీవితం గడుపుతున్నారన్నారు.యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తూ వారి కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను మరియు నాయకులు నాగేశ్వరరావు,ఆశీర్వాదం,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలకేంద్రంలోని డీవైఎఫ్ఐ మండల కార్యాలయంలో శనివారం ఆ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్ ,మండల కార్యదర్శి బట్ట సైదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. ఈ గంజాయి డ్రగ్స్ మహమారని నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డివైఎఫ్ఐ గా కృషి చేయడం జరుగుతుందన్నారు .దానిలో భాగంగానే సే నో టూ డ్రగ్స్ అన్ని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాలెండర్లు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట మల్లేష్ , డివైఎఫ్ఐ మాజీ నాయకులు చెలకా ని.మల్లయ్య గారు నాయకులు కుమార్ టీ జగన్ గారు జేరిపోతుల శీను ఎస్ నరసింహ డీ శ్రీనులు తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్



అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్ లో శనివారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్త తీసుకోవడం వల్ల క్యాన్సర్ ను నివారించవచ్చన్నారు. పండ్లు, కూరగాయలు శుభ్రం చేసి తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు శోభా రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి క్యాన్సర్ వచ్చిన మందులు వాడి కొంత మేరకు తగ్గించవచ్చు కానీ మొత్తం నయం చేయలేమన్నారు. నిల్వ ఉన్న పదార్థాలను వాడుకోకుండా ఎప్పటికప్పుడు వండుకోవాలని అన్నారు, వేడి చేసిన నూనెను మళ్ళీ మళ్ళీ వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటరమణ, ప్రణీత్, లక్ష్మి, ప్రజ్ఞ, మణిదీపక్, మునిసిపల్ కమిషనర్ బాలయ్య, టిఎంసి పద్మ, న్యాయవాదులు బి. ప్రకాష్ రావు, సిహెచ్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

11న బ్యాటరీస్, ఇనుప విడి బాగాల వేలం

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన పోలీస్ వాహనాల ఉపయోగించి వదిలేయబడిన (కాలం చెల్లిన) వివిధ రకాల పాత టైర్లు,బ్యాటరీస్, విడి భాగాలు. ఈనెల 11న వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలం మంగళ వారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంలో పోలీస్ వాహనాలకు సంబంధించిన వివిధ రకాల పాత టైర్లు, ఆయిల్, స్పేర్ పార్ట్స్ తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని వేలంలో పాల్గొనేవారు మంగళ వారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని అన్నారు. పూర్తి వివరాల కొరకు మోటర్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూరప్ప నాయుడు ఫోన్ నెంబర్ 8712670170ను సంప్రదించాలని కోరారు.

ఉరేసుకొని యువకుని ఆత్మహత్య



నవతెలంగాణ-నాగర్జున సాగర్

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం అర్ధరాత్రి నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ 4వవార్డులో జరిగింది.సాగర్ ఎస్సై సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 4వవార్డు కు చెందిన బండ్ల సందీప్ కుమార్ (29)కు చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. .మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కలెక్టర్ గా రామవత్ గౌతం, డిఈఓగా బొలిగొర్ల శ్రీరామ్. ఎంఆర్ఓగా అక్షయ,ఎంపిడిఓగా సాత్విక, ఎంఈఓగా బాలాజీ,ప్రధానోపాధ్యాయులు వంకడోత్ దుర్గాప్రసాద్‌లు వ్యవహారించగా ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థిని, విద్యార్థులు భాద్యతలు వ్యవహారించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, లక్ష్మి, దశరథ్‌నాయక్, శ్రీనివాస్, నరేందర్, ఝాన్సి, విజయలక్ష్మి, లలిత, నీలిమా, తిరుపతమ్మ, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక పౌర సమాజంతోనే సమ్మిళిత వృద్ధి

- ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్రియాశీలక పౌర సమాజంతోనే సమ్మిళిత వృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ 9వ వార్షిక సమావేశం నిర్వహించారు. ఆచార్య కోదండరాం ,నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ న్యూఢిల్లీ పూర్వ ఉపకులపతి ఆచార్య జంధ్యాల బాలగంగాధర్ తిలక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్రంలో భూ వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి పర్యావరణ మార్పు పునరుత్పాదక వనరులు అనే మూడు అంశాలపై వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల కళాశాలల పరిశోధకులు తమ పరిశోధనలను సమర్పించారు. . ఆచార్య జయశంకర్ స్మారక ఉపన్యాసంలో ఆచార్య కోదండరాం వారి దార్శనీకత, విశిష్ట సేవలు త్యాగాలను వివరించారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్" పూర్వ ఉపకులపతి ఆచార్య జంధ్యాల బాలగంగాధర్ తిలక్ దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య వృద్ధి "" అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్, ఓఎస్డి అర్థశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణప్రియ, సెస్ డైరెక్టర్ ఆచార్య రేవతి, డా.చిట్టెడు కృష్ణారెడ్డి, డా. కెవి శశిధర్, డా .పండరయ్య, డా. సైదులు వివిధ విశ్వవిద్యాలయ కళాశాలల అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి



మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన కుంభం వెంకన్న అనారోగ్యంతో బాధపడుతున్నాడు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అతన్ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పుట్ట వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి ఘటంగి లక్ష్మమ్మ వెంకట నరసయ్య యాదవ్ తల్లి లింగమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు జటంగి లక్ష్మమ్మ వెంకట నరసయ్య యాదవ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఇనుపాముల శివాలయ చైర్మన్ తిరుగుడు జితేందర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి, బత్తుల దయాకర్ రెడ్డి కోట పుల్లయ్య పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బుద్ధవనం శిల్పాలలో సిద్ధార్థుని జీవితం అద్భుతం

- కొనియాడిన దక్షిణాసియా బౌద్ధ బిక్షువులు
- శిల్పాలను వివరించిన శివనాగిరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనం లో శనివారం అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు కలయ తిరిగి అక్కడ శిల్పాలను వీక్షించి కొనియాడారు. బుద్ధ వనములో జరిగిన అంతర్జాతీయ తిపిటక పఠంణోత్సవంలో పాల్గొన్న 115 మంది బౌద్ధ బిక్షువులు లలో 27 మంది భారతదేశ బౌద్ధ బిక్షువులు దక్షిణాసియా దేశాల భిక్షువులు శనివారం నాడు బుద్ధవనం ఎంట్రెన్స్ ప్లాజా నుండి ఊరేగింపుగా బయలుదేరి మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున శిల్పం ,మహస్తుపాన్ని అలంకరించిన శిల్పాలు ,బుద్ధ పాదాలు, బుద్ధ చరిత వనం ,శ్రీలంక దేశం బహుకరించిన ఆవుకన బుద్ధుని శిల్పం, స్తూప వనములోని 14 నమూనా స్థూపాలను సందర్శించారు. బుద్ధవనం కన్సల్టెంట్ చరిత్రపరిశోధకులు , బౌద్ధ నిపుణులు శివనాగిరెడ్డి బౌద్ధ బిక్షులకు బుద్ధ వనంలోని వివిధ విభాగాలను అక్కడి శిల్పాల విశేషాలను వివరించారు. బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం పై రూపొందించిన వీడియో ప్రదర్శనను వీక్షించిన అనంతరం శివనాగిరెడ్డి వారికి ఆచార్య నాగార్జునని కాంస్య విగ్రహం వద్ద ఆయన రాసినటువంటి బౌద్ధ తాత్విక గ్రంథాలు, మాధ్యమిక ధన్యవాదాలు గురించి గురించి చెప్పారు. ఆ తరువాత బౌద్ధ భిక్షువులు శ్రీలంక ప్రభుత్వం బహుకరించిన గంటను మోగించి బుద్ధ వనం పర్యటనను ముగించారు. అనంతరం వీరు ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ స్థావరం నాగార్జున కొండను సందర్శించి అక్కడి కట్టడాలు, శిల్పాలను ఆసక్తిగా వీక్షించారు .. నాగర్జున కొండలోని బౌద్ధ ప్రదర్శనశాలలోని శిల్పాల గురించి మ్యూజియం అధికారి కొవంలవశేనన్ వివరించగా బౌద్ధ బిక్షువులు ఆసక్తిగా ఆలకించి ఆచార్య నాగార్జునడు నడయాడిన నేలపై తాము కూడా అడుగు పెట్టడం తమకెంతో ఆనందాన్నిచ్చిందని ఆచార్య నాగార్జున ని రచనలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయన్నారు ... ఈ కార్యక్రమంలో మహబోధి బుద్ధ విహార అధ్యక్షులు కశ్యప బంతే, ఆనంద బంతే, సంఘపాల బంతే ,శ్రీలంక మయన్మార్ ,లావోస్ ,కంబోడియా ,వియత్నాం ,థాయిలాండ్ దేశాల బౌద్ధ భిక్షువులు, అంతర్జాతీయ త్రిపీటక పఠనమండలి వ్యవస్థాపకురాలు వాంగ్మే డిక్షీ(అమెరికా), సభ్యులు నెల్సన్, బుద్ధ వనం అధికారులు శ్యాంసుందర్రావు ,శాసన రక్షిత, రవిచంద్ర, శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారావు ,స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

భానుడి సెగలు

రోజురోజుకు పెరుగుతున్న ఎండలు

నవతెలంగాణ-పెద్దవూర

ఏటా మార్చి-ఏప్రిల్‌లో మంట పుట్టించే ఎండలు ఈసారి ముందే మండుతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారం దాటకముందే, శివరాత్రి రాక ముందే సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు. భూతాపం కారణంగా ఇప్పటికే గడిచిన 2024 చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. మరి 2025 ఏం చేయబోతోందన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఇక ఈఏడాది 2025 అయితే ఫిబ్రవరి నెలలోనే భానుడి ప్రతాపం మొదలైంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలు దాటుతుంది. ఎండాకాలం స్టార్ట్ కాకముందే ఇన్ని డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.మధ్యాహ్నం చాలా మంది ఇంట్లో ఏసీ లు వేసుకొని సేద తీరుతున్నారు.ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండ తీవ్రత ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి దారుణంగా ఉండబోతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ లో రానున్న మూడు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు డిగ్రీలు ఎక్కువగా ఉండే ఛాన్స్ ఉంది. ఈ మూడు రోజులు పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. దీంతో జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం సమయాల్లో పొగమంచు ఉంటుందని పేర్కొంది.జిల్లా లో సరాసరి కనిష్ఠంగా 18 డిగ్రీలు, గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.ఇప్పటికే నల్లగొండలో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వేడి గాలులు వీస్తున్నాయని, వాతావరణ శాఖవారు చెపుతున్నారు. దీంతో జిల్లాలో ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కనిపిస్తుంది.



డ్రైవర్ల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

యూనివర్సల్ మొబిలిటీ కంపెనీ ఆపరేషనల్ మేనేజర్ ఆర్.రాజివ్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేటలో త్వరలో ప్రారంభం కానున్న జేబీఎం ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు అర్హత కలిగిన డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సల్ మొబిలిటీ కంపెనీ ఆపరేషనల్ మేనేజర్ ఆర్.రాజివ్ ప్రేమ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల హెవీ లైసెన్స్ బ్యాడ్జితో పాటు హెవి వెహికల్స్ నడిపిన అనుభవం ఉండాలని, పదవ తరగతి వరకు చదివి ఉండాలని, వయసు 25 నుంచి 45 ఏండ్ల మధ్య ఉన్నవారు అర్హులుగా పేర్కొన్నారు. అర్హులైన డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి, ఆధార్ కార్డు ఫోటోలతో సంప్రదించాల్సిందిగా కోరారు. అర్హత అనుభవం కలిగిన డ్రైవర్లు వెంటనే సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ 8639001701, 7382835217 కు సంప్రదించాలన్నారు.

సూర్యాపేట వాసికి భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఫిజిక్స్ విభాగం లెక్చరర్‌గా పనిచేస్తున్న సూర్యాపేట వాసి కె.ఎస్. ప్రసన్నకుమారి ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొందారు. శనివారం డాక్టర్ ఎం.నరేంద్రబాబు ఆధ్వర్యంలో "సింథసిస్ అండ్ క్యారక్టరైజేషన్ ఆఫ్ లెడ్ ఫ్రీ మల్టీ ఫెరోయిక్స్ కాంపోజిట్స్" అంశంలో జరిపిన పరిశోధనకుగాను ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన తన గురువు డా.ఎం. నరేంద్ర బాబు, డా. ఎస్.వి.ప్రసాద్‌లకు తన తోటి ల్యాబ్ మేట్స్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన కుటుంబసభ్యులకు, మిత్రులకు, తోటి లెక్చరర్‌లకు ప్రసన్న కుమారి ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక సమరానికి సన్నద్ధం..!

- రంగం సిద్ధం చేసుకుంటున్న యంత్రాంగం
- పావులు కదుపుతున్న ఆశావాహులు
- శిక్షణకు వెళ్లిన ఉద్యోగులు

నవతెలంగాణ-సూర్యాపేట

స్థానిక ఎన్నికల సమరానికి జిల్లా సిద్ధం కాబోతుంది..! ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా ప్రకటన రానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే షెడ్యూల్ వెల్లడయ్యే సూచనలు ఉన్నాయి. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఆ దిశగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని తాజాగా ఎన్నికల సంఘం ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్‌తో పాటు సీపీఐ(ఎం), బీజేపీ చూస్తున్నాయి. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు.

గతేడాది ముగిసిన సర్పంచ్,జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల పదవీ కాలం.

గ్రామపంచాయతీల్లోని సర్పంచ్‌ల పదవీ కాలం గతేడాది జనవరి 31తో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. 2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది. కాగా స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేసే పనిలో పడింది. ఇదే



విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి. ఈ ఫిబ్రవరి నెలలోనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అకాశం ఉంది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయా..? లేక పంచాయతీ ఎన్నికలు ఉంటాయా..? అనే దానిపై ప్రకటన వెలువడాల్సి ఉంటుంది.బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందనుంది. దీనిపై చర్చించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోటాను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోటా ఖరారైన తర్వాత ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియజేసే అవకాశం ఉంటుంది. సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే వెంటనే ఎన్నికల ప్రకటన ఉంటుంది.

15 లోగా శిక్షణ పూర్తి చేయాలి... ఎన్నికల సంఘం ఉత్తర్వులు

గామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి ఈ నెల 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 4, 5 తేదీల్లో మాస్టర్ ట్రైనర్ల శిక్షణ హైదరాబాద్‌లో పూర్తయింది. వారితో జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ ప్రారంభించి 12లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు 15 లోపు పూర్తి చేయాలని తెలిపింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల ఎంపిక ప్రక్రియ కూడా 15 లోగా పూర్తి చేయాలని శుక్రవారం కలెక్టర్లను మరో ఉత్తర్వుల్లో ఆదేశించింది. ఇప్పటికే గ్రామ పంచాయతీల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను గుర్తించగా.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సైతం సిద్ధం చేయాలని సూచించింది. ఈ నెల 11న ముసాయిదా కేంద్రాలను గుర్తించాలని, అదే రోజు వాటి జాబితాను ఆయా మండల పరిషత్ పరిధిలో ప్రదర్శించాలని సూచించింది. వాటిపై ఏమైనా అభ్యంత రాలుంటే 13 వరకు స్వీకరించి, 14న పరిష్కరించాలని, అదేరోజు జిల్లా కలెక్టర్లకు తుది ఎంపిక జాబితాను అంద జేయాలని పేర్కొంది. 15న ఆయా మండలాల పరిధిలో ప్రదర్శించాలని చెప్పింది. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలు సిద్ధం కాగా.. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కోసం విడిగా మరొకటి సిద్ధం చేయాలని మరో ఉత్తర్వు ఇచ్చింది. ఈ నెల 10లోగా ముసాయిదా సిద్ధం చేయాలని ఆదేశించింది.

జిల్లా యంత్రాంగం కసరత్తులు

23 జెడ్పీటీసీ, 235 ఎంపీటీసీ, 475 పంచాయతీలు

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం కస రత్తు వేగవంతం చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో పాత స్థానాలకే ఎన్నికలు నిర్వహించనున్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు స్థానాలు పెరగలేదు. జిల్లాలోని కొన్ని పురపాలికల్లో గ్రామాలు కూడా విలీనమయ్యాయి. కానీ ఎంపీటీసీ స్థానాలు మాత్రం మారలేదు. ఈసారి జిల్లాలో 23 జడ్పీటీసీ, 235 ఎంపీటీసీ, 475 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలోని స్థానిక సంస్థలకు ప్రత్యేకాధికారులను నియ మించ నున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి(ఆర్వో), అసిస్టెంట్ రిటర్నింగ్ అధి కారి(ఏఆర్వో)తోపాటు ఎంపీడీవోలు కీలక పాత్ర పోషిస్తారు. ఇందుకు 23 మండ లాలకు 23 మంది ఆర్వోలు, నాలుగు ఎంపీటీసీ స్థానాలకు ఒకరు చొప్పున ఏఆర్ వోలను నియమించే దిశగా పంచాయ తీరాజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రిజర్వేషన్లు అమలు, పోలింగ్ కేంద్రాల కేటాయింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణలు తదితరాలపై దృష్టిసారించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రస్థాయి ఎన్నికల శిక్షణ కోసం జిల్లా నుంచి పది మంది ఉద్యోగులను పంపించారు. సిబ్బంది అక్కడ శిక్షణ పొందిన తర్వాత జిల్లాలో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు.

ఎన్నికల గుర్తులపై నోటిఫికేషన్ విడుదల

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల గుర్తులపై శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో జాతీయ పార్టీలు కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ, ఆమ్ ఆద్మీ ప్రాంతీయ పార్టీలు బిఆర్ఎస్, ఎంఐఎం, తెలుగు దేశం, వైకాపా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, సీపీఐ, జన సేనలకు రిజిస్టరై ఉన్న గుర్తులను విడుదల చేసింది. మరో 66 పార్టీలు రాష్ట్ర ఎన్నికల సంఘంలో నమోదై ఉన్నాయి. వీటికి ఎలాంటి గుర్తులు రిజిస్ట్రేషన్ లేవని తెలిపింది. ఈ పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయింపుల కోసం 37 ఉచిత గుర్తు (ఫ్రీ సింబల్) లతో కూడిన జాబితాను విడుదల చేసింది.ఈ క్రమంలో ఈసీ నుంచి ప్రకటన వెలువడితే పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వర్తించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓలకు నిర్వహించిన శిక్షణలో అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వయలేట్ స్కెచ్ పెన్‌తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3.. ఇ టి సి అనే నెంబర్లు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేస్తె ఓటు చెల్లదన్నారు. ఈ నెల26 ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి పిఓ, ఏపిఓ, ఇద్దరు ఓపిఓలు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని ఎపిఓ మార్కెడ్ కాపీకి ఇన్‌చార్జిగా ఉంటూ పురుషులకి రెడ్‌పెన్‌తో అండరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అండరు లైన్‌తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, 3ర్డ్ జెండర్‌లకి అండరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు. ఈ నెల27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని, 200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భక్తాళ్ళపురం గ్రామంలో అమరులైన వీరుల పేరుతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భక్తాల్లాపురాం నుండీ నీలాల పెద్ద చంద్రయ్య, గోపాల్ దాస్ కనకయ్య, చింతము సోమయ్య, లక్ష్మీ నరసింహ చార్యులు, గౌనీ మట్టిపల్లి, ఇరుగు మట్టిపల్లి తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు. వారు భూమి, భుక్తి విముక్తి కోసం ఎర్ర జెండా చేతపట్టి రజాకార్లను తరిమి కొట్టిన గడ్డ భక్తల్లపురం గ్రామం అని ఆయన కొనియాడారు.నేడు పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఐక్యా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. హైద్రాబాదు లోని గోషామహల్ ఏరియా నాయకులు నెమ్మాది శ్రీరాములు తన స్వంత గ్రామము లోని అమరులైన వీరుల పేరుతో నూతన సంవత్సరం క్యాలెండర్ ముద్రించడం పట్ల ఆయన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, అర్వపల్లి శ్రీరాములు, జిల్లా కమిటి సభ్యులు దనియాకుల శ్రీకాంత్, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రూరల్ మండల కృష్ణారెడ్డి, చిన్నపంగు నరసయ్య, మడ్డి అంజిబాబు, ఇరుగు రమేష్, భాగ్యం తదితరులు పాల్గొన్నారు.

10న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడటౌన్



కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణం సుందరయ్యభవన్‌లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ ప్రజా వ్యతిరేక మైందన్నారు. కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమ ర్శించారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాలలో వేలాదిమంది ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్ కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా అభివృద్ధి ఎందుకు ఉపయోగ పడుతుందని ఈ బడ్జెట్ వలన ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ఆ చట్టానికి నిధుల్లో కోత విధించి ఒదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, మహిళా సంఘం నాయకురాలు కుక్కడప్పు నళిని, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీను, గొర్రెముచ్చు మరియన్న, రైతు సంఘం నాయకులు వీరాంజనేయులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తాం

- టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సభ్యులు, ప్రజల సహకారంతో పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తామని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. క్లబ్ సభ్యులు కలిసి పబ్లిక్ క్లబ్ అభివృద్ధి కోసం కలిసి మెలిసి పనిచేద్దామని చెప్పారు. గతంలో తాను క్లబ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమయంలో దుకాణ సముదాయం నిర్మాణం చేసానని తెలిపారు. షటిల్ కోర్టు నిర్మాణం చేసి 300 మంది ప్రము ఖులకు రూ.25వేలతో సభ్యత్వం ఇచ్చామని పేర్కొన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో పబ్లిక్ క్లబ్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, శనగాని రాంబాబు గౌడ్, గవ్వా కేశవ రెడ్డి, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల



రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర పోస్టర్లను పెద్దగట్టు ధర్మకర్తల మండలి చైర్మెన్ పోలేబోయిన నర్సయ్యయాదవ్ ఆవిష్క రించారు. శనివారం పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ్ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీలింగమంతులస్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 16 నుంచి 20 వరకు జాతర జరగనుందని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కుశలయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్ర సైదులు యాదవ్, వీరబోయిన సైదులు యాదవ్, సిరపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి యాదవ్, చిన్న మల్లయ్య, దేవాదాయశాఖ అధికారులు నగేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-కోదాడటౌన్

నవోదయ విద్యాలయల్లో 9,11వ తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశపరీక్షను శనివారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీరెడ్డి పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించామని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 181 మంది విద్యార్థులు, కెఎస్ఎస్‌బీఎం బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 182 మంది విద్యార్థులు సెయింట్ జోసెఫ్ సీసీరెడ్డిలో 274 మందికిగాను 216 మంది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.

ముదిరాజ్‌లను ఓట్ల కోసమే ఉపయోగించుకుంటున్న కాంగ్రెస్

నవతెలంగాణ-మఠంపల్లి

రాష్ట్రంలో ముదిరాజ్‌ల జనాభా ఎంత వారికి కాంగ్రెస్ కల్పిస్తున్న రాజకీయం అవకాశాలు ఎన్ని కేవలం ఓట్లకోసమే ఉపయోగించుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగారపు శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.ఎన్నో ఏండ్లుగా పార్టీకి కట్టుబానిసలుగా పనిచేస్తున్న తమ సామాజికవర్గానికి అన్ని విషయాలలో అన్యాయం చేస్తూన్నారన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మొండిచేయి చూపించారని, ఇప్పటికైనాఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.లేనిపక్షంలో తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై హత్య కేసు నమోదు చేయాలి

- రాహుల్ గాంధీ మెప్పుకోసమే బిసి జనాభాను తగ్గించారు
- సూర్యాపేట నుంచి బీసీల ఉద్యమాన్ని మొదలు పెడతాం
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట కిషోర్

నవతెలంగాణ-సూర్యాపేట

రాహుల్ గాంధీ మెప్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి బీసీ జనాభాను తగ్గించి రాష్ట్రంలో 40 లక్షల మంది బీసీలను హత్య చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపై హత్యా కేసు నమోదు చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట కిషోర్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక పద్మశాలి భవన్‌లో మున్నూరు కాపు, బీసీ సంఘాల నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో నిర్వహించిన సమగ్ర కులగనన సర్వేలో మున్నూరు కాపులు 25 లక్షల మంది ఉంటే ప్రస్తుతం 13 లక్షల మందిని చూపించడం అన్యాయమన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా సామాజికంగా ఎదుగుతున్నారని తెలిపారు. చట్టసభల్లో సీట్లు అడుగుతారని బీసీ కులాలను తగ్గించి చెప్పడం దుర్మార్గమన్నారు. 3 శాతం ఉన్న ఓసీలను 10 శాతానికి పెంచిన ఈ సమగ్ర కులగనన సర్వే తప్పుల తడక అన్నారు. త్వరలోనే బీసీలు బీసీ ఉపకులాలు అంత కలసి జేఏసీగా ఏర్పడి బీసీల వాట పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాహుల్ గాంధీ మెప్పు కోసం తప్పులతడకగా కులగనన చేశారే తప్ప బీసీలపై ప్రేమతో కాదన్నారు. బీసీల జనాభాను తగ్గించామని ఈ సర్వే తప్పుని ప్రభుత్వం ఒప్పుకొని మళ్ళీ సర్వేను చేయాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో సూర్యాపేట నుంచే బీసీల ఉద్యమాన్ని మొదలుపెట్టి రాజ్యాంగబద్ధంగా వాటాను మేము సాధించుకుంటామన్నారు. కొందరు బీసీ నాయకులు ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు వత్తుతూ బీసీలకు అన్యాయం జరుగుతున్న ప్రశ్నించడం లేదన్నారు. మున్నూరు కాపుల సభ్యత్వాలే 18 లక్షలు ఉంటే 13 లక్షల 60వేల జనాభా ఎలా ఉంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మున్నూరు కాపు కులగనను తామే చేపట్టి వెబ్సైట్లో పెడతామని పేర్కొన్నారు. అలాగే ఇతర కులాలు కూడా తమ కులగనన చేపట్టి వెబ్సైట్లో పెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ప్రభుత్వం మన మాట వినే పరిస్థితిలో



లేదన్నారు. కాబట్టి బీసీలమంతా ఐక్యమై ప్రభుత్వం మెడలో వంచి మనకు దక్కాల్సిన వాటాను దక్కించుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు నల్లగుంట్ల అయోధ్య, దేగల జనార్దన్, రాంబాబు, సముద్రాల మనోహర్, గోనె సందీప్, కడియం శ్రీను, గోనె సతీష్, దంతాల వెంకటేశ్వర్లు, గోనే అశోక్, దంతాల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టీమ్ సభ్యులకు అభినందనలు

నవతెలంగాణ-చింతలపాలెం



సూర్యాపేట జిల్లా కబడ్డీ టీమ్ సభ్యులకు మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4 నుండి 7వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి 71వ సీనియర్ పురుషుల కబడ్డీ చాంపి యన్‌షిప్‌లో సూర్యాపేట జిల్లా జట్టు ప్రథమస్థానం సాధించడం సూర్యాపేట జిల్లా కబడ్డీకి గర్వకా రణమన్నారు. ఆ కబడ్డీ జట్టులో చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన పొదిలకార్తీక్, బాణావత్ సైదులు జిల్లా టీమ్‌కు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట జిల్లా కబడ్డీ టీమ్ విజేతగా నిలిచినందుకు టీమ్ సభ్యులకు కబడ్డీ అసోసియేషన్ మండల కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్ అభినందనలు తెలిపారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

నవతెలంగాణ-కోదాడటౌన్



అన్నిదానాలకన్నా కన్నా గొప్పదనం రక్తదానం, రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబీఎం ట్రస్టు సభ్యులు అన్నారు. శనివారం కోదాడ విజయసాయి దుర్గ హాస్పిటల్‌లో కలకొండ స్వరూప కాపుగల్లువారికి ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబీఎం గ్రూప్ సభ్యులైన కోదాడ లక్ష్మీపురంకు చెందిన సత్య టీవీ న్యూస్ రిపోర్టర్ షేక్ అబ్దుల్ రహీముద్దిన్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.షేక్ అబ్దుల్ రహీముద్దిన్ ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 27సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని, వారికి ఎంబీఎం ట్రస్టు సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఎం ట్రస్ట్ సభ్యులు మణికంఠ,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర బడ్జెట్

- తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి
- ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను సవరించి రాష్ట్రానికి న్యాయం చేయాలని ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐయు, ఆర్ఎంపిఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద దాహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడిదారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న జిల్లా కమిటీ సభ్యులు వేముల పెద్ద నరసయ్య నలుగురి రమేష్ లింగంపల్లి ఓంకార్ నక్క శ్రీనివాస్ గుంటక నాగరాజు షేక్ ఆసిఫ్ నేతి వేణు సోమ గాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నూతనకల్



కల్లు గీత కార్మికునికి తీవ్ర గాయా లైన సంఘటన మండల పరిధిలోని వెంకేపెల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన తో ఋకునూరి లక్ష్మయ్య వృత్తి రీత్యా గీతా కార్మికుడు దినసరి చర్యలో భాగంగా సాయంత్రం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమా దవశాత్తు కాలు జారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానికులు అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ గౌడ్ బాధితుని పరామర్శించి అతనికి వెంటనే ప్రభుత్వం ద్వారా వచ్చే ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా తక్షణ సహాయం కింద రూ.25 వేలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-మోతే



1999-2000లో మండల పరిధిలోని నామవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యాబుద్ధులు అభ్యసించిన విద్యార్థులంతా కలిసి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. శనివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన యాదగిరిని గోవర్ధన్ రెడ్డిని, నర్సిరెడ్డిని, గింజలను పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సమ్మేళనములో పూర్వ విద్యార్థులు మట్టి పెళ్లి సైదులు బయ్య గంగరాజు కోల కృష్ణ కారుకుల వెంకన్న ఝాన్సీ జ్యోతి నలిని స్వాతి తహసిను పాల్గొన్నారు.

వేముల శివయ్య మృతి పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శివయ్య మృతి పార్టీకి తీరనిలోటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దనెమిలలో మృతుని దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గం యూత్ నాయకులు, నిద్ర సంపత్ నాయుడు ,మూడ్ మోహన్ నాయక్, గాజుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

నాల్గోసారి నూతన చైర్మెన్‌గా చింతల దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ సింగిల్విండో చైర్మెన్‌గా నాలుగోసారి చింతల దామోదర్ రెడ్డి శనివారం చార్జ్ తీసుకున్నారు.గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా చింతల దామోదర్‌రెడ్డి నాలుగోసారి సింగిల్ విండో చైర్మెన్‌గా నియామకం అవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. సింగిల్ విండ్ వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్ ట్రిబ్యునల్ ద్వారా చైర్మెన్‌గా మూడుసార్లు చార్జ్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ నాలుగో చైర్మెన్‌గా చింతల దామోదర్‌రెడ్డి చైర్మెన్ అయ్యారు. ఫిబ్రవరి 16 తేదిన పదవికాలం ముగుస్తుండడంతో సింగిల్ విండో చైర్మెన్ పదవిని ఇప్పుడు వర్గాల వారు పదవిని వీడలేక పోతున్నారు.

త్వరలో కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-మోటకొండూరు



మండలంలో త్వరలో నూతన కమిటీల ఎన్నిక టీపీసీసీ, డీసీసీ ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గతంలో ఉన్న గ్రామ శాఖలు, మండలకమిటీలను రద్దు చేసి పార్టీ కోసం పని చేసే నాయకులను, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొంతం మోహన్‌రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, జూకంటి మధు, బుగ్గ మహేష్, వంగాల మల్లేష్,గిరిబోయిన మల్కయ్య , కొల్లూరి యాదగిరి, బాల్ద సిద్ధులు, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,భూమండ్ల ఇస్తారి, భూమండ్ల ఉమేష్,కొల్లూరి రంజిత్, ప్రతీప్ పాల్గొన్నారు.



గోరీలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా భువనగిరి పట్టణములో తాతనగర్‌లోని సర్వే నెంబర్ 1064 అ/1 గల భూమిలో గో రీలను అక్రమంగా తొలగించి జేసీబి చదును చేసి కబ్జా చేయడానికి మందులు లక్ష్మారెడ్డి తండ్రి పద్మారెడ్డి ప్రయత్నం చేస్తున్నారని, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.శనివారం ఆమె కబ్జాకు గురైన గోరీల ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సమస్యను స్పందించి భూమిని సర్వే చేసి ప్రయివేట్ భూమి ప్రభుత్వం భూమి అని చూసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.తక్షణమే ఆ పనులను ఆపేసి అక్రమంగా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని కోరారు. ఇంతకు ముందు ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు ఆందోళన చేస్తున్నారన్నారు. దీనిపై స్పందించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యదర్శివర్గసభ్యులు వెంకటేష్,నాయకులు ఈర్ల రాహుల్, రియాజ్, సాజిత్, భవాని శంకర్,సతీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన దేవి రామలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.వారి కుటుంబానికి జెల్లాపరమేష్ యువసేన ఆధ్వర్యంలో రూ.6000 విలువ చేసే నిత్యావసరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, కొండల్‌రెడ్డి,జెల్ల కర్నాకర్, భాస్కర్, నగేష్, ఉప్పలయ్య, ప్రసాద్ రంగరాజు,పవన్, గణేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

'కేజ్రీవాల్‌ను గద్దెదింపిన లిక్కర్ మాఫియా '

నవతెలంగాణ-రాజపేట

లిక్కర్ మాఫియా డాన్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు సీట్లు అందించిన ఢిల్లీ ఓటర్ల తీర్పు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఊట్కూరు అశోక్‌గౌడ్ అన్నారు.శనివారం ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించిన అనంతరం రాజపేట మహాత్మా గాంధీ కూడలి వద్ద సంబురాలు జరుపుకున్నారు.బీజేపీ ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ మండలఅధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో సీట్లు పంచుకొని, బాణాసంచాలు కాల్చి కార్యకర్తలు అందరూ సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కాయితిబాలిరెడ్డి, కిసానమోర్చా అధ్యక్షులు, ఎర్రగోకులవినోద్, మెండు భగవాన్‌రెడ్డి, రాజపేట పట్టణఅధ్యక్షులు సాధనబోయినశంకర్, రేణికుంట మాజీ ఉపసర్పంచ్ బూర్గుశేఖర్‌రెడ్డి,చల్మలపల్లి లక్ష్మణ్, భూక్యా శ్రీనునాయక్, గవ్వల సిద్దేశ్వర్,బెడిద కృష్ణ, ఐరేణిశ్రీధర్, కోయమధు, కోయఉపేందర్, చిగుళ్ళ బీరయ్య పాల్గొన్నారు.

సాగునీటి కోసం వీధులు శుభ్రం చేసి జేఏసీ నిరసన

నవతెలంగాణ-రాజపేట



రాజపేట గ్రామంలో రైతు జేఏసీ తరఫున రోడ్లు ఊడ్చి రైతులందరూ శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాగునీరుకోసం నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ గౌరవాధ్యక్షులు ఊట్కూరు అశోక్‌గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి,బెడిదే కృష్ణ ,చిగుళ్ల బీరయ్య, కుమ్మరిపుల్లయ్య కుమ్మరి లక్ష్మణ్, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు బెడిదే వీరేశం, మెండు భగవాన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి, శంకర్, రైతు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శనివారం మున్సిపల్‌కేంద్రంలోని అన్నా మెమోరియల్ అండ్ అన్నా ఇన్నోవేటివ్ పాఠశాలలో అవార్డులు, బహుమతుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిభ కన బర్చిన విజేతలకు అవార్డులు, బహు మతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ప్రాము ఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యా ర్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువుర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, పాఠశాల చైర్మెన్, ఫాదర్ జి.చిన్నపురెడ్డి, పీటీఏ సభ్యులు బాతరాజు సత్యం, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, ప్రిన్సిపాల్ సునీత, రాణిమేరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఎల్లముల లో శాలిని జంగయ్య యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్యయాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్ గౌడ్, ఎర్రంబెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎలముల వెంకటేష్ యాదవ్, సర్పంగ శ్యామల వెంకటేష్, బత్తిని నరేష్‌గౌడ్, దేవాదాయ ధర్మకర్త సూర్పంగ పద్మ నరసింహ, అతికం మధుసూదన్ గౌడ్,ఎలాముల స్వామి, బాబురి నర్సింహ, నాయకులు కంబాలపల్లి జంగయ్య, సర్పంగ కిష్టయ్య, మట్ట భాస్కర్, బండి మహేష్, కృష్ణ స్వామి పాల్గొన్నారు.



స్థానికసంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ



త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య అధ్యక్షతన శివశక్తి మినీఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వలిగొండ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.త్వరలో రాబోతున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మరింత ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నిర్దేశం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా విస్మరించిందన్నారు.8 మంది ఎంపీలు,ఇద్దరూ మంత్రులు ఉన్న రాష్ట్రంలో పెండింగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేకపోయిందని విమర్శించారు,కార్పొరేట్లను తృప్తిపరిచేందుకు పెట్టిన బడ్జెట్ మాత్రమేనని ఈ బడ్జెట్ వల్ల పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కార్మికులకు ఒరిగిందేమీలేదన్నారు తెలంగాణ ప్రజలంతా బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలను అర్థం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఒకవైపు చెపుతూ అధికార పార్టీ కార్యకర్తలకే సంక్షేమపథకాలను అందించే విధంగా ఇందిరమ్మకమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తల పథకాలుగా మార్చకూడదన్నారు.అర్హులైన పేదలందరికీ వివిధ సంక్షేమపథకాలను రాజకీయజోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ విషయంలో ప్రభుత్వం సాకులు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందని రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గణపతిరెడ్డి, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, కల్లెం సుదర్శన్‌రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటివెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, దుబ్బలింగం, కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య, బూడిద మణెమ్మ, నాయకులు పల్సంస్వామి,ఏనుగులనర్సింహా, పలుసం లింగం,దయ్యాల మల్లేశం,సిర్పంగి శ్రీరాములు,చేగురి నగేష్,రాధారపు మల్లేశం,అడిషర్లపల్లిధర్మాచారి, రాపోతు వెంకులు,కొలగాని వెంకటేశం,కొమ్ము స్వామి,ఏటెల్లి నర్సింహా,కండకట్ల సాయిరెడ్డి,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి,పిట్టల అంజయ్య,పెద్దగోని బీమరాజు,పోలేపల్లి స్వామి,వేముల అమరేందర్,కందుల మత్స్యగిరి, భూపతి రాములు, సలిగంజి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోజన్ ప్రొడక్షన్ పరిశోధకులకు సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న, కందుకూరి వెంకటేశ్వర్లు, తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థిగా, డాక్టర్ చంద్రశేఖర్ వాసం అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్ మీథేన్ డికంపోజిషన్ ఓవర్ నికెల్ బేస్డ్ హెటిరోజీనియస్ క్యాటలిస్ట్స్ ఫర్ మాలిక్యులార్ హైడ్రోజన్ ప్రొడక్షన్' అనే అంశంపై పరిశోధన జరిపగా శనివారం సన్మానం, ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినర్‌గా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి హాజరై పరిశోధన సింధాంత గ్రంథంపై, హైడ్రోజన్ ఉత్పత్తిపై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు. ఎక్సటర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్సటర్నల్ ఎగ్జామినర్ పరిశోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పర్యావరణానికి హాని కలిగించని హైడ్రోజన్ ఇంధనాన్ని తక్కువఖర్చులో ఉత్పత్తి చేయడం, ప్రస్తుత ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఇంధన ఉపయోగాలను తన సిద్ధాంతగ్రంథంలో తెలియజేసినందుకు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానానికి ఆమోదం తెలిపారు.ఈ పరిశోధన ప్రయోగంలో రుజువైన ఫలితాలతో రాసిన మూడువ్యాసాలు ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ ప్రమాణాలున్న అత్యధిక ఇంపాక్ట్ ఫాక్టర్ కలిగిన జర్నల్స్‌లో ప్రచురించడంతో మరింత గుర్తింపు వచ్చిందని ఎక్సటర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి పరిశోధకున్ని అభినందించారు. బహిరంగమౌఖిక పరీక్షకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ మావురపు సత్యనారాయణరెడ్డి,డాక్టర్ బోయపాటిశిరీష, డాక్టర్ ప్రసన్న శీల. కాంటాక్ట్ అధ్యాపకులు పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లుకు కుటుంబసభ్యులు, బంధువులు,స్నేహితులు, ప్రిన్సిపాల్, సహఅధ్యాపకులు అభినందనలు తెలిపారు.

10న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ మహాధర్నా

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేటలో...

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న బీజేపీ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈనెల 10న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలోని ధర్నాచౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో శనివారం మండల ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన దేశబడ్జెట్ అయిన వారికి ఆకులో కాని వారికి కంచంలో అన్న చందంగా ఉందన్నారు.బీజేపీ పాలిత, ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించి, బీజేపీయేతర రాష్ట్రాలకు మొండి చేయి చూపడం సరికాదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పి చట్టం చేసేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టం చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి కేవలం రూ.86 వేల కోట్లు కేటాయించడం సరికాదని, ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల పెంపుకు గాను ఇతర శ్రామిక ప్రజల ఆదాయాలు మెరుగుపరచడానికి బడ్జెట్‌లో ఎటువంటి ప్రతిపాదనలు లేవని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, మత్స్యకార్మిక సంఘం జిల్లా నాయకులు కందులహనుమంతు, కల్లుగీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

సంస్థాన్‌నారాయణపురం : ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసచారి కోరారు. శనివారం మండలంలోని వాయిల్లపల్లి గ్రామాల్లో ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ,కుక్కల అంజయ్య, చింతకాయల లింగస్వామి,చింతకాయల సత్తయ్య,కోల పుల్లయ్య,పర్సనగోని అంజయ్య,పొదిలి నరసింహ,జినుకల మహేష్,ఎంపల్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అభివృద్ధిని మరిచి దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ఆరోపించారు.శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకంగా ప్రభుత్వ భూమినే తన అనుచరులపై సేల్ డీడీలు చేయించి అమ్ముతున్నారని ఆరోపించారు. కొలనుపాకలో భూకబ్జాలు బాగోతం బయటపడగా, ఆలేరు రెవెన్యూ తండాలో రెండు ఎకరాల భూమిని తన అనుచరుల పేరు మీద చేయించారని తెలిపారు. 1996లో నాటి ప్రభుత్వం 10 ఎకరాల అసైన్డ్ భూమిని కొందరు ఎస్సీలకు కేటాయించారన్నారు. అందులో కొన్ని ఎకరాలు ఎమ్మెల్యే అనుచరులైన బాలరాజు, కుమార్‌లకు జీపీఏ చేశారని తెలిపారు. వారిద్దరి పేరిట జీపీఏ అయిన కొన్ని రోజులకే అసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్‌గా మార్చుకొని ఆ భూములను అమ్మేశారని, అసైన్మెంట్ భూములు అమ్మకానికి కొనడానికి వీలులేదని, అయినా ఆ భూములతో ఎమ్మెల్యే వ్యాపారం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొన్న భూములకు డిసెంబర్‌లో నాలా కన్వెన్షన్ కూడా జరిగిందని తెలిపారు. వెంటనే సేల్ డీడీ రద్దుచేసి అసలైన హక్కుదారులైన గిరిజనులకు భూములు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములపై ఎమ్మెల్యే కన్నేసి భూదందా చేస్తున్నారని చెప్పారు. గతంలో మీరు మాట్లాడిన విధంగా ఎక్కడైనా మాకు గాని, మాకు సంబంధించిన వ్యక్తుల పేర్ల మీద గాని రుజువు చేస్తే నా ఎమ్మెల్యే పదవిని రాజీనామా చేస్తా అని మాట్లాడారని, ఇప్పుడు ఏ చౌరస్తాలోనైనా రుజువు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మీరు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు.ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచులు బక్క రాంప్రసాద్ ,కోటగిరి పాండారి, మాజీ వైస్ఎంపీపీ కోరుకోకుల కిష్టయ్య, వడ్ల శోభన్, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణగౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు మామిడాలభానుచందర్ పాల్గొన్నారు.

మొరిగాడి మహేశ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శనివారం ప్రకాష్‌గార్డెన్ ఆవరణలో నవతెలంగాణ విలేఖరి మొరిగాడి మహేష్, శారద దంపతుల 25వ పెండ్లి రోజు సిల్వర్ జూబ్లీ వేడుకలకు ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అనిత దంపతులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, ఇలా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయూ నాయకులు మొరిగాడి రమేష్, నవతెలంగాణ రిపోర్టర్ యేలుగల కుమారస్వామి, గనగాని మల్లేశం, చెక్క పరుశరాములు, మోరిగాడి లక్ష్మణ్, మోరిగాడి రాజు, వడ్డేమాన్ విప్లవ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, కొలుపుల వివేకానంద, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన నర్సింహులు, ము త్యాల జలంధర్, ఎల్లాంల వెంకటేష్, యేలుగల కుమార స్వామి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.





అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలో గల స్థానిక రైతు బజార్ వద్ద కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రజా సేవలో ముందు ఉంటూ ప్రజల కోసం నిరంతరం మమేకమై పని చేశారన్నారు. ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమాలలో విజయవంతం చేయడంలో ముందు వరుసలో ఉంటూ కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ప్రజల 40 ఏండ్ల కలను నిజం చేస్తూ ఎమ్మెల్యే గెలుపొందడం శుభసూచకమన్నారు.అటువంటి మంచి వ్యక్తి భువనగిరి నియోజకవర్గంలో ప్రజా సేవకునిగా అనిల్ అన్నకు తిరుగులేదన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా నాయకులు చిన్నబత్తిని లద్దయ్య,కాంగ్రెస్ పట్టణ నాయకులు గాజుల క్రాంతికుమార్, రత్న రాజశేఖర్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,టీపీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, గ్రంథాలయ చైర్మెన్ అవేస్‌చిస్తి, మున్సిపల్ మాజీ చైర్మెన్ వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ సులావుద్దీన్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎండి మజర్, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, బెండ ఆంజనేయులు పాల్గొన్నారు.



పుష్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శోభారాణి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రముఖ గాయని, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పుట్టినరోజు సందర్భంగా పుష్పను రామన్నపేట మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, పల్లివాడ గ్రామం మాజీ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి శనివారం కలుసుకొని ఆమె చేత కేక్ కట్ చేయించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మునిపంపుల గ్రామ శాఖ అధ్యక్షురాలు సద్దల మంగమ్మ, ఉపాధ్యక్షురాలు అయ్యాడపు కవిత, పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షురాలు దండిగ సుగుణ, తదితరులు ఉన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్రపరిధిలోని బొమ్మాయిపల్లి-భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి రైల్వేస్టేషన్ల మధ్యగల కిలోమీటర్ నెంబర్ 9/20-21 ల వద్ద మధ్యాహ్నం 12 గంటలకు కేతం గోపాలకృష్ణ వయసు 31 సంవత్సరాలు గ్రామం జూలూరు మండలం పోచంపల్లి, అను వ్యక్తికి మానసిక స్థితి సరిగా లేక సికింద్రాబాద్ నుంచి విష్ణుపురం వైపు వెళ్లే ఆఫీసర్ స్పెషల్ ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.ఎస్సై జీఆర్పీ నల్గొండ బి.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేష న్‌లో,ఎంపీడీవో కార్యాల యంలో కాంగ్రెస్ నాయ కులు పండ్లు పంపిణీ చేశారు. భువన గిరి మండ లంలోని తుక్కా పూర్ గ్రామంలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, హైస్కూలు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వీధి నిరాశ్రయులకు భువనగిరి బస్టాండ్‌లో, రేణుకా ఎల్లమ్మ గుడిలో, రైల్వే స్టేషన్ ఆహారం పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పుట్ట శివయాదవ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లమాస రవిగౌడ్, పుట్ట కృష్ణయాదవ్, మచ్చ నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొద్దని తెలిపారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ముగింపు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు మాట్లాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణంలో బస్టాండ్ వద్ద గల శివాలయాల్లో ఈ నెల 26న జరుగు మహాశివరాత్రి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సట్టు సత్తయ్య. పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ శివాలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్. ప్రజ్ఞాపురం సత్యనారాయణ. వేముల నరసింహ. భగవాన్ శర్మ. సమ్మద్. ఇడుకుల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, శ్రామిక ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు ..

10న ఇందిరాపార్కువద్ద ధర్నాను జయప్రదం చేయండి

- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా ఉందని, అది దేశ అభివృద్ధికి శాపంగా ఉడనుందని ఈ నెల10న హైదరాబాద్ ఇందిరాపార్కువద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తిప్పర్తి లోని నర్రా రాఘవరెడ్డి భవన్ లో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవితాలకు, శ్రామికుల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల10న హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. బడాబాబుల బొజ్జలను



మరింతగా నింపేలా, మధ్యతరగతి ఉద్యోగులను మభ్యపెట్టేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ప్రమాదకరమైన విధానాలు అమలు జరిపేందుకు మరింత ప్రోత్సాహంగా ఉన్న ఈ బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విధానాల ఫలితంగానే దేశం తిరోగమిస్తున్నదని బడ్జెట్ కంటే ముందురోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వేలో చాలా స్పష్టంగా బట్టబయలైందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానికి ఎకనామిక్ అడ్వైజర్‌గా ఉండే వ్యక్తి పర్యవేక్షణలో రూపొందిన రిపోర్టును సైతం పరిగణనలోకి తీసుకోకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసగించిందని విమర్శించారు. బీమా రంగంలో ఎఫ్‌డీఐలను 74 శాతం నుంచి 100 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమేనని చెప్పారు.ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం సహకరిస్తామని బడ్జెట్‌లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి ,మండల కార్యదర్శి మన్నెం బిక్షం ,నాయకులు భీమగాని గణేష్, జంజీరాల సైదులు, పోకల శశిధర్ ,దోంగరి వెంకన్న, అకటి లింగయ్య ,జంజీరాల ఉమా పాల్గొన్నారు.

ఉపాధిహామీకి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల వేలకోట్లు కేటాయించాలి

- వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల వేల కోట్లు కేటాయించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం పటేల్‌గూడెం గ్రామంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులతో కలిసి ఉపాధికూలీలను కలిశారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని సూచించారు.కేంద్రంలోని బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కొత్త, కొత్త జీవోలను తీసుకొచ్చి , ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని విమర్శించారు. రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయరంగం దెబ్బతిని వ్యవసాయ కూలీలకు పనులు లేక అనేకమంది ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకున్న పరిస్థితి ఉన్నదన్నారు. రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతూ పని డిమాండ్ పెరుగుతున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించేది పోయి తగ్గిస్తూ వస్తున్నదని ఆవేదన వెలిబుచ్చారు. బడ్జెట్‌లో రూ. 2.5 లక్షల వేల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ.86 వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. పార్లమెంటు సాక్షిగా మంత్రులే ఉపాధి కూలీలను తగ్గిస్తున్నామని చెప్పడం బీజేపీ ప్రభుత్వానికి జాతీయ గ్రామీణ ఉపాధి విషయంలో చేతగానితనానికి నిదర్శనమన్నారు.ఉపాధి హామీ పని కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. పని ప్రదేశాలలో కూలీలకు మౌలికవసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో ఇప్పటివరకు ఉపాధి హామీ చట్టంలో పనిచేయడానికి దరఖాస్తు చేసుకున్న భూమిలేని ప్రతి ఒక్కరికి ఆత్మీయ



భరోసా కింద 12 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలు వ్యవసాయ కూలీలు, ఉపాధిహామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గ్యార అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు గ్యార భాస్కర్, గ్యారఎల్లయ్య, గ్యార భిక్షపతి, కార్మికులు గ్యార రజిత, ఎమేలియ, జయమ్మ, కమల, లలిత, మమత, వజ్రమ్మ కోయ జ్యోతి, పొన్నపు హేమలత, సుంకరి ఎల్లమ్మ, పిల్లిట్లకుమార్, మురళి, అమరేందర్, సత్తయ్య, విష్ణు, పరుశురాములు, రాజయ్య, ముకుందం, మమత, వసంత, ఇందిరా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన గీతా మందిర వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

గీతా మందిరం 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు కమిటీ ఆధ్వర్యంలో వీరేశమును ఘనంగా సన్మానించారు. గీతా పారాయణం, విష్ణు సహస్రనామ యజ్ఞం జరిగింది. స్వామీజీ శివానంద, స్వామీజీ దయానంద భక్తులకు ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవిఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, గీతా మందిర అధ్యక్షుడు పబ్బతి వెంకన్న, మంచుకొండ సోమయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, వీర్లపాటి జానయ్య, కూరెల్ల వెంకన్న, మారయ్య బచ్చు హనుమంతు, సోమా సక్కుబాయి, సోమ గీత, వీర్లపాటి జయమ్మ, గీతా మందిర పూజారి నారాయణము కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పురాతన నాగశిల విగ్రహాన్ని తవ్విన గుప్తనిధుల వేటగాళ్లు?

నవతెలంగాణ-నల్లగొండ

తిప్పర్తి మండల పరిదిలోని పజ్జూరు గ్రామంలో శుక్రవారం రాత్రి పురాతన12,13శతాబ్దాలనాటి నాగ శిల విగ్రహాన్ని దుండగులు తవ్విన సంఘటన చోటుచేసుకుంది. 3000వేయిల సంవత్సరాల చారిత్రక నేపద్యం కలిగి పజ్జూరు గ్రామం చుట్టు విగ్రహాలు ప్రతిష్టంచ బడి నాటి శిల్పా కళా సంస్కృతి క వైభవానికి చారిత్రక నేపథ్యానికి సాక్షీభూతంగా వున్నాయి. తరతరాలుగా గ్రామ ప్రజలు వీటిని కాపాడుకుంటు వస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలవని వ్యక్తులు గడ్డపారలతో తవ్వి పెకిలించి విగ్రహం కింద సుమారుగా మీటర్ లోతు గుంత తీసారు. శనివారం ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తుడు జంజరాల సైదులు సంఘటన స్థలాన్ని చూసి గ్రామ మాజీ సర్పంచ్ మోయిజ్ గ్రామ ముఖ్యు లకు వషయం తెలియ చేయ్యడంతో విగ్రహం దగ్గరకు వెళ్లి పరిశీలన చేసి ఉన్నతాధికారులకు విషయం తెలియపరిచారు.



పురాతన వారసత్వ సంపద ను కాపాడుకొవాలి

తెలంగాణ నేలమీద ఏ గ్రామాన్ని చూసిన గత చారిత్రక అవశేషాఆధారాలు కనపడుతాయి. మానవుడి జీవణ పరిణామం, సంస్కృతిక ఆచారరీతులను తెలియచేసే ఆధారాలను దుండగులు గుప్త నిధులు వుంటయి అనే భ్రమలో చరిత్రను ధ్వంసం చేస్తున్నారు. ఇది చాలా తప్పు, పురాతన విగ్రహల క్రింద ఎలాంటి నిధి నిక్షేపాలు వుండవు అనే విషయం గమనించాలి. ఇలా త్రవ్వకాలు జరిపే మూరు?ల మీద కఠినమైన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు జరగకుండా వుంటాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోయిజ్, చరిత్ర అన్వేషకులు, కొత్త తెలంగాణ చరిత్ర అన్వేషణబృందం సభ్యులు రాగి మురళి పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని మాచినపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా చిన్నారులు వివిధ ఉపాధ్యాయ పాత్రలు పోషించి పలువురిని అలరింప చేశారు. ప్రతిభ కనపరిచిన వారికి ఎంపీవో శశికళ, సీడీపీఓ మధులతలు బహుమతులను అందజేశారు వేడుకలలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమేష్, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మంగ ఎల్లమ్మ, ఆయాలు సోమమ్మ ఉప్పమ్మ పాల్గొన్నారు.



రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో కేంద్రం విఫలం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించలేదని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు.శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కేంద్ర బడ్జెట్‌ను సంపన్న వర్గాల కోసమే ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేంద్రం విభజన హామీలను అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా కేంద్రం ఆటంకాలు సృష్టిస్తుందన్నారు. పేద మధ్య తరగతి, సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా విద్యా, వైద్యం, కనీస అవసరాలను తీర్చే విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే సవరించాలన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి, భరత్, మల్లేష్, సందీప్, జ్యోతి, వినయ్ కమలమ్మ సాలమ్మ, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్‌ను నింపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-గుండాల

దేవాదుల వద్ద ఎత్తిపోతలు ప్రారంభించి గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ ద్వారా మండలంలోని చెరువులు,కుంటలు నిర్దిష్ట గడువు లోపల నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి సాధనకై రాస్తారోకో నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్ నుండి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే సాగునీరు విడుదల చేసి ఐదు నెలలు దాటినా మండలంలో కనీసం ఐదు చెరువులు నింపలేక పోయారని విమర్శించారు.ఉష్ణోగ్రతలు పెరిగి,భూగర్భ జలాలు అడుగంటి పోయి మరోపక్క విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులు భాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దేవాదుల కాల్వల మరమ్మతుపనుల కోసం రూ.650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన భూసేకరణ,కాలువల నిర్మాణం,తూములకు షట్టర్లు,కంపచెట్ల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యానికి తోడు అధికారుల అలసత్వం వల్ల గుండాల మండలం అత్యంత వెనుకబాటు గురవుతుందన్నారు.గుండాల మండలంలోని 20 గ్రామాలు 83 చెరువుల ద్వారా 32 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం కలిగిన మండలాన్ని వెనుకబాటుకు గురిచేస్తున్నారని విమర్శించారు.ప్రధాన కాలులు కంపచెట్లు,పూడికతో నిండిపోయాయని తెలిపారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మండల రైతాంగానికి శాపంగా మారిందని తెలిపారు.నీటిపారుదల



నిర్వహణ,పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మండలానికి రావాల్సిన గోదావరి జలాల వాటా జలదోపిడికి గురికాకుండా చెరువులు నింపే వరకు రాజకీయాలకతీతంగా రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయినసత్యనారాయణ,పెద్దపడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య,మండల కమిటీ సభ్యులు బత్తినిభిక్షం,యండి ఖలీల్,కొలిచెలిమ అబ్బయ్య,మల్లెబోయిన బాలయ్య,తూనం సైదులు, లింగయ్య,సుదర్శన్ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పూర్తి చేయాలి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 16వ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జి మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన అర్బన్‌కాలనీ సమస్యలకు నిలయంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నామమాత్రపు పనులు చేసి ఎన్నికల కోసం వీధిలైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులను ప్రారంభించి ఎన్నికల కోడ్ రాగానే పనులను మధ్యలో వదిలేసి పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు, సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్లు కమిషన్లు తీసుకొని పనులను పూర్తి చేయకుండా మధ్యలో వదిలేయడం జరిగిందన్నారు. డ్రైనేజీ నీళ్ల సక్రమంగా వెళ్ళక కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు 16వ వార్డులోని పెండింగ్ అండర్ గ్రౌండ్ డ్రయినేజీపనులను పూర్తి చేసి కాలనీని అభివృద్ధిలో ముందుకు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సాజిద్, షేక్ రియాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి నేహల్, షాహిద్, మసూద్ పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన అఖిల పక్ష నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

మండలానికి చెందిన సీనియర్ అఖిలపక్ష నాయకులు శనివారం చిట్యాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సారధి, ఎమ్మెల్సీ కోదండరాం ను అఖిలపక్ష నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనను సత్కరించారు. ఆయనను కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమ నాయకులు పోలేపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు శంకర్, బోడ శ్రీనివాస్, బీఎస్పీ సీనియర్ నాయకులు గ్యార మారయ్య సిపిఐ సీనియర్ నాయకులు బోలుగూరి లింగయ్య తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలను నియమ నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపుకలెక్టర్ మాట్లాడుతూ ఓటును ఎలా రికార్డు చేయాలో, ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో, తదితర విధి విధానాలు పీపీటీ ద్వారా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్‌కు అవగాహన కల్పించామన్నారు.ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్‌కేంద్రాల వద్ద ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 పోలింగ్‌కేంద్రాలు వద్ద ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, దానికి అనుగుణంగా ఎన్నికల సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా లెవల్ మానిటరింగ్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి, హరి నాథ్‌రెడ్డి,పీఓలు, ఏపీఓలు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



దూదిపాల వివాహ వేడుకల్లో ..ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కుమార్తె సంజన రెడ్డి,నితిన్ రెడ్డి వివాహ వేడుకలు శనివారం హైదరాబాద్ లోని శంషాబాద్ కే ఎల్ సీసీ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించినటువంటి వివాహ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిధులుగా హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసే ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ చైర్మన్ వడితే దేవేందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి , ఎం ఎ. సిరాజ్ ఖాన్, మాజి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగంధర్ రెడ్డి, ఉట్కూరు వేమన్ రెడ్డి, గడ్డం శ్రీరాములు, పంది శ్రీను, మంగ్య నాయక్ ,గంధం సురేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో పెరిగిన చిరుధాన్యాల వాడకం

నవతెలంగాణ-మునగాల

రోజు రోజుకు పల్లెల్లో కూడా చిరుధాన్యాల వాడకం బాగా పెరిగి పోయింది.తెల్ల బియ్యం ఆరోగ్యానికి అంతగా మంచిది కాదని తెలవడంతో ప్రజలు చిరుధాన్యాలపై దృష్టి సారిస్తున్నారు.మారుతున్న ఆహారపు అలవాట్లతో పైస్థాయి నుంచి కిందిస్థాయి ప్రజల వరకు వీటి వాడకానికి ఆశక్తి చూపుతున్నారు.ఆరోగ్యాల పట్ల ప్రజలకు మరింత శ్రద్ధ పెరిగింది.ముఖ్యంగా మధుమేహంతో బాధ పడేవారు పచ్చ జొన్నల కోసం పరుగులు తీస్తున్నారు.కొంత కాలంగా షుగర్ పేషెంట్ల సంఖ్య పెరుగుతూ వస్తుంది.శారీరకశ్రమతో సంబంధం లేకుండానే ఈ వ్యాధి సోకటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మధుమేహన్ని అదుపులో వుంచుకునేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. మందుల వినియోగంతో పాటు ఆహారపు అలవాట్లను మార్చుకుంటున్నారు.తినేతిండిలో పచ్చ జొన్నలను చేర్చుకుంటున్నారు.జొన్నలతో పాటు సజ్జలు రాగులు కొర్రలను ఇం కా ఇతరత్రా చిరు ధాన్యాలను ఆహారం తీసుకుంటున్నారు.ఒకప్పుడు కొందరు నిత్యం వరిఅన్నం తినే వారు.పేద మధ్యతరగతి రైతులు కూలీలు పాలేర్లకు వరి అన్నం దొరికేది కాదు.పిల్ల జల్లలు జొన్నబువ్వ తినే కాలం వెళ్లదీసేవారు. ప్రస్తుతం జొన్న సజ్జ రాగులు కొర్ర లే అసలైనా ఆహారమని గుర్తిస్తున్నారు.టైప్ 1,టైప్2 డయాబెటిస్‌తో పాటు అధిక బరువు,థైరాయిడ్, ఇంకా అనేక రకాల వ్యాధులను అదుపులో వుంచేందుకు చిరుధాన్యాల వాడకం ఎంతో అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.దీంతో ఆర్గానిక్ తిండిపై పలువురు ఆశక్తి చూశపుతున్నారు.అనేక ప్రయోజనాలు కలిగిన చిరు ధాన్యాలను జావగా.రొట్టెగా ఆహారంగా తీసుకుని ఆరోగ్యాల పట్ల జాగ్రత్త పాటిస్తున్నారు.అనేక మంది పట్టణ పల్లెవాసులు అనే తేడా లేకుండా చిరుధాన్యాలను వాడుతున్నారు.అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి చిరుధాన్యాలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి.జొన్నలైతే బియ్యం ధరలను తల దన్నుతున్నాయి.కిలో 70నుంచి 80రూపాయల వరకు ధరలు ప లుకుతున్నాయి.చిరు ధాన్యాల సాగు కనుమరుగై పోయింది.పూర్వ కాలం లో వేలాది ఎకరాల్లో రై తులు జొన్న సజ్జ పం టలు సాగు చేసేవారు.నాలుగైదు దశాబ్దాల కింద



వరకు రైతులు అక్కడక్కడా జొన్న, సజ్జ పండించటం కనిపించేది.రానురాను ఈ పంటల సాగు కనుమరుగైంది. ఎక్కడ కూడా సెంటు భూమి లో కూడా చిరు ధాన్యాల పంట కనిపించని పరిస్థితి వుంది.నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయి ఆయకట్టుకు నీరందడంతో లక్షలాది ఎకరాల్లో చిరుధాన్యాల సాగు జాడ లేకుండా పోయింది.ఇంకా ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాల్లో రైతులు సాగు నీటి వనరులు కల్పించు కున్నారు. వరిపంట కొంతలో కొంతైనా లాభసాటిగా వుంటుందనే ఆశతో రైతులు బోరుబావులు త వ్వుకున్నారు.సాగు నీటి వసతులు అధికం కావడంతో చిరుధాన్యాల సాగు కనుమరుగైంది.రానురాను చిరు ధాన్యాల కు మంచి డిమాండ్ పెరిగే అవకాశం వుంది.



విజేతగా నిలిచిన కుదాభక్షపల్లి టీం

నవతెలంగాణ-మర్రిగూడ

మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ పోలీస్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిసాయి.శుక్రవారం ప్రారంభమైన పోటీలలో మొత్తం 10 టీంలు పాల్గొనగా యరగండ్లపల్లి,కుదాభక్షపల్లి టీంలు ఫైనల్ కు చేరుకున్నాయి.శనివారం జరిగిన ఫైనల్ పోటీలో కుదాభక్షపల్లి టీం మొదటి విజేతగా నిలిచింది.నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.కృష్ణారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణయాదవ్‌లకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్రంలోని మాజీ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణయాదవ్ 19వ వార్డు కౌన్సిలర్‌గా ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన స్వగృహంలో వారి కుటుంబ సభ్యులు దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కౌన్సిలర్‌గా, పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన వార్డు ప్రజలకు పెద్దలకు సన్నిహితులకు బంధువులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు . తెలియజేస్తున్నామని మీ ఆదరాభిమానాలు ప్రేమానురాగాలు ఎప్పటికీ ఇలానే ఉండాలని భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వడిచర్ల కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

గందరగోళం

- రేషన్ కార్డుల కోసం దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్
- మరునాడే మీ సేవలో అప్లికేషన్లకు బ్రేక్
- డీసీఎస్‌ఓలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ
- తీవ్ర నిరుత్సాహంలో దరఖాస్తుదారులు



మీ సేవ కేంద్రాల ద్వారా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈ మేరకు శనివారం ఉదయం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, మార్పులు, చేర్పులకు సైతం అవకాశం ఇస్తామని శుక్రవారం ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కానీ మరుసటి రోజే ఈ ప్రక్రియకు ప్రభుత్వం బ్రేక్ వేయడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలన, ప్రజావాణి అప్లికేషన్ల డేటా మీ సేవ ఎంట్రీపై వివరణాత్మక సూచనలు త్వరలో జారీ చేస్తామని, అందరు డీసీఎ సీఓలు అప్లికేషన్ల స్వీకరణ నిలిచిపోయినట్లు కింది స్థాయి సిబ్బందికి తెలపాలని వాట్సాప్ మెసేజ్ లు అందాయి. అయితే అప్లికేషన్ల ప్రక్రియ నిలిచిపోయిందని తెలియని కొందరు ఇవాళ ఉదయమే మీ సేవ కేంద్రాలకు క్యూ కట్టారు. సైట్ ఓపెన్ కాకపోవడంతో నిరుత్సాహంతో వెనుదిరిగారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 మండలాలలో 10,07,011 కార్డులు ఉండగా 29,82,694 యూనిట్లకు గాను 19 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల కేటాయిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4,66,008 కార్డులు, సూర్యాపేటలో 3,24,172 కార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,831 కార్డులు ఉన్నాయి. గత నవంబర్లో చేపట్టిన ఇంటింటి సర్వేలో 27,753 కార్డులు లేని వారిగా గుర్తించారు. కాగా మండలానికి ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గత నెల జనవరి 26న 7986 మందిని రేషన్ కార్డులకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4976 సూర్యాపేట జిల్లాలో 2100 భువనగిరి జిల్లాలో 910 కుటుంబాలను రేషన్ కార్డుల కోసం ఎంపిక చేశారు.

జిల్లా	దుకాణాలు	కార్డులు
నల్గొండ	997	4,66,008
సూర్యాపేట	741	3,24,172
భువనగిరి	522	2,16,831

వేలాదిమంది మీసేవ కేంద్రాల వద్ద క్యూ

అరులైన పేదలందరికీ రేషన్ కార్డు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో పేదల్లో ఆశలు చిగురించాయి. రేషన్ కార్డుల జారీ విషయంపై సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు ప్రకటనలు చేశారు. చాలావరకు లబ్దిదారులు గతంలోనే ఆన్లైన్లో కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలనలో కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇంటింటి కులగణన చేసిన సమయంలో కూడా రేషన్ కార్డు కావాలని నమోదు చేయించుకున్నారు. జనవరి 26న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన చేయడంతో పేదలు ఎంతో సంతోషపడ్డారు. చివరికి గ్రామంలో వార్డులో పది నుంచి 15 మందికి మాత్రమే రేషన్ కార్డు లబ్ధిదారులుగా గుర్తించారు. దీనితో గ్రామ సభలలో తమ పేర్లు లేని వారు తిరిగి రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. చివరికి ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని మున్సిపాలిటీలో ఒక వార్డును యూనిట్ గా తీసుకొని నాలుగు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటన చేశారు. ఆ సంక్షేమ పథకాలు అందించే లోపే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో అది కూడా నిలిచిపోయింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశ నెలకొంది. తిరిగి మళ్లీ ప్రభుత్వం శుక్రవారం రేషన్ కార్డులు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన జారీ చేసిన మరునాడే దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్ వేయడంతో పేద ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. పనులు మానుకొని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు శనివారం పెద్ద ఎత్తున పేదలు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. తీరా సైట్ ఓపెన్ కాకపోవడంతో ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తు వెనుదిరిగారు. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ నిలుపుదలకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణమా..? లేక ఆన్లైన్లో సాంకేతిక సమస్యా...? అనేది తెలియడం లేదు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ తీరు పట్ల పేద ప్రజల్లో గందరగోళం నెలకొంది.

ఎందుకో తెలియడం లేదు....
హరిబాబు తహసీల్దార్ మిర్యాలగూడ

రేషన్ కార్డులో దరఖాస్తుల స్వీకరణ వెంటనే నిలుపుదల విషయం ఎందుకో తెలియడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నాం. ప్రస్తుతం ఆన్లైన్ దరఖాస్తుల సైట్ నిలిచిపోయి ఉంది. ఈ మధ్యలో సైట్ ఓపెన్ అవుతుందో లేదో తెలియదు. ఈలోపు గ్రామపంచాయతీ నోటిఫికేషన్ వస్తే సైట్ ఓపెన్ అయ్యే అవకాశం ఉండదు.

రాజగోపాల్‌రెడ్డి మంత్రి అయ్యేనా!

- ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేదని చెప్పిన సీఎం
- వాయిదాలు పడుతున్న మంత్రివర్గ విస్తరణ
- ఆవిరి అవుతున్న కార్యకర్తల ఆశలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంత్రి అవ్వాలన్నది ఆయన చిరకాల కోరిక.అందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధిష్టానంతో హామీ సైతం తీసుకున్నాడట.మంత్రి పదవి రాగానే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయాశాఖల అధికారులతో చర్చించి ప్రణాళికల సైతం చేసి సిద్ధంగా ఉంచుకున్నట్లు తెలుస్తుంది. కొంతకాలంగా నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి పనులకు మంత్రి పదవి పేరుతో వాయిదా వేస్తూ వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.తమ గ్రామానికి పలానా పని చేయండి అని సన్నిహితులు వెళ్లి అడిగితే కాస్త ఆగండ మంత్రి పదవి రాగానే మీరు కోరిన దానికంటే ఎక్కువే చేస్తానని తిరిగి పంపుతున్నాడట.కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర విస్తరణ తాజాగా మళ్లీ వాయిదా పడింది. రాష్ట్ర మంత్రులతో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరు ఉండాలన్నది అధిష్టానానిదేతుది నిర్ణయమన్నారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను ఎవరి పేర్లు ప్రతిపాదించలేదని చెప్పారు. దీంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశించిన మంత్రి పదవి మరి కొంతకాలానికి వాయిదా పడినట్లైంది.వాయిదాల మీద వాయిదా పడుతున్న మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్‌రెడ్డికి చోటు దక్కేనా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 119 అసెంబ్లీ స్థానాలున్న తెలంగాణ శాసనసభలో 15 శాతం అంటే 17 మంది మంత్రులు కొనసాగాల్సి ఉంది. 2023 డిసెంబర్ 7న ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంతో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇంకా ఆరుగురికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.మంత్రి పదవి ఆశిస్తున్న వారిలో అత్యధికులు ఉండడం వల్ల వాయిదాల పర్వం కొనసాగుతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు కొనసాగుతున్నారు.వీరిలో ఒకరు సూర్యాపేట జిల్లా మరొకరు నల్లగొండ జిల్లాకు చెందినవారు ఉన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు మంత్రి పదవి లేనందున ఈ జిల్లాలో కొంత భాగంగా ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలనుకుంటే తన పేరు ప్రతిపాదించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుతున్నారు.ఎస్సీ సామాజికవర్గానికి ఇవ్వాల్సి వస్తే తనకి ఇవ్వాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరుతున్నారు.ఎస్టీ సామాజిక వర్గానికి ఇచ్చే అవకాశం ఉంటే తనకు ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.అస్సలు మంత్రి పదవులు కేటాయించని జిల్లాలు సైతం కొన్ని ఉన్నాయి.దీంతో అధిష్టానం మంత్రి పదవల కోసం చేసిన సమీకరణాలు కుదరకే వాయిదాలు వేస్తున్నట్లు తెలుస్తుంది.



మంత్రి పదవి అంటేనే అభివృద్ధి చేస్తారా

అభివృద్ధి చేయాలనుకుంటే మంత్రి పదవి అవసరం లేదు.శాసనసభ్యులుగా తమ గెలిపించాం. అభివృద్ధి చేసి చూపించాలని మునుగోడు నియోజకవర్గం ప్రజలు కార్యకర్తలు కోరుతున్నారు.గతంలో ఎంపీగా గెలిపించాం.ఎమ్మెల్సీగా గెలిపించాం.ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిపించాం.అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు ఎట్లా చేస్తారని మంత్రి పదవి పేరుతో తన వ్యక్తిగత ఇమేజ్‌ని పెంచుకునేందుకే ప్రయత్నం చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు.పదవులు కోరుకుంటే రావని అభివృద్ధి చేస్తే వస్తాయన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులు ప్రజలకు సేవ చేయకూడదా..?

- గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించాలి
- బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడే మహేందర్



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులు ప్రజలకు సేవ చేయకూడదా..? అని యాదగిరిగుట్ట బీఆర్ఎస్‌బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడే మహేందర్ ప్రశ్నించారు.శనివారం, జనగామ జిల్లా కొడకండ్ల మండలం గిర్ని తండలో ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టీఎస్‌జీసీసీ చైర్మెన్ అభిమాన్ గాంధీనాయక్ ధరావత్‌కు కవిడే మహేందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు సంతనోత్పత్తి లేక మానవవనరుల కొరతతో బాధపడుతున్నాయన్నారు. చైనా, సౌత్ కొరియా, రష్యా వంటి దేశాలు సంతాన ఉత్పత్తి పెంచేందుకు వివిధ పథకాలను ప్రవేశ పెడుతుంటే మన రాష్ట్రంలో మాత్రం ఇలాంటి నిబంధన వల్ల మానవ వనరుల విషయంలో, అభివృద్ధి విషయంలో భవిష్యత్తులో రాష్ట్రం వెనుకబడే ప్రమాదం ఉందని అన్నారు. ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులకు వచ్చే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటి చేసే అవకాశం కల్పించాలని కోరారు. పక్కకున్న తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో లేని నిబంధన మనకు ఎందుకని ప్రశ్నించారు. ఈ నిబంధనను ప్రభుత్వం తొలగించకపోతే రాబోవు రోజుల్లో రాష్ట్రంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తా రోకోలు నిరసన దీక్షలు నిర్వహిస్తామన్నారు.అవకాశం కల్పించకపోతే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.

కేసీఆర్‌ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య



నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్రంలోని ప్రజలు కెసిఆర్ ఏ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ అన్నారు. నాగార్జునసాగర్‌లో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అంజయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలందరూ కేసిఆర్‌ను కోరుకుంటున్నారని గతంలో కూడా కేసిఆర్ ప్రభుత్వంలోనే నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నందికొండ మున్సిపాలిటీ కి అభివృద్ధి కోసం ఒక్క రూపాయి తీసుకువచ్చిన చరిత్ర లేదని అన్నారు .కెసిఆర్ ప్రభుత్వంలో వచ్చిన బడ్జెట్ తోనే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని అన్నారు .ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు బడ్జెట్ తీసుకొచ్చి నందికొండ మున్సిపాలిటీని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని అన్నారు .లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ ,జి ఎల్ ఎన్ రెడ్డి ,రాజేశ్వర్ రెడ్డి, పోలేని రామచంద్రం, కాంపల్లి రామస్వామి, పల్లవోలు శ్రీను, చంద్రమౌళి ,కందగట్ల వీరయ్య, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ-చింతపల్లి

విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నతమైన స్థానాలకు చేరుకుంటారని సెంట్ మేరీస్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జహంగీర్, ఆకుతోట నరసింహ కాంప్లెక్స్ యజమాని ఆకుతోట శేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కురుమేడు ఎక్స్ రోడ్‌లో ఉన్నటువంటి సెంట్ మేరీస్ విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఎమ్మెల్యేగా శశాంత్, మధు కలెక్టర్‌గా, గౌతమి డిఇఓగా, పర్ణిక ఎంఈఓ గా, పాఠశాల ప్రిన్సిపల్‌గా శివ, వైస్ ప్రిన్సిపల్‌గా ప్రతీక్ వ్యవ హరించారు. అనంతరం ఎమ్మెల్యేగా ఉన్నటువంటి శశాంత్ కాన్వాయ్ సైరన్ తో కురుమేడి ఎక్స్ రోడ్ నుండి హల్చల్‌గా స్కూల్లో బందోబస్తు దిగడం ఆశ్చర్యాన్ని కలిగించింది. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి .జాంగిర్, ఆకుతోట శేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, జహీర్ తదితరులున్నారు.

అధ్వానంగా మురికి కాలువల నిర్వహణ



నవతెలంగాణ-నిడమనూరు

గత కొన్ని నెలలుగా మురికి కాలవలు పూడిక తీయించకపోవడంతో పూడిపోయి కంపు కొడుతున్నాయని సీపీఐ(ఎం) ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శి మలికంటి చంద్రశేఖర్, పాలోజుసుదర్శన్‌లు ఆరోపించారు. శనివారం గ్రామంలోని సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శి చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని వారన్నారు. కాలువలు పూడిపోయి మురుగునీరు బజారుల వెంటా పారుతున్నాయని వారన్నారు. దుర్గంధం తట్టుకోలేక ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్తున్నారని, అధ్వానంగా తయారైన మురికి కాలువలను పట్టించుకునే నాధుడు లేడని ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కాలువలు అధ్వానంగా తయారై దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, వెంటనే స్పందించి ముఉగు కాలంలో శుభ్రం చేయించాలని, లేకుంటే గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు. వారి వెంట డివైఎఫ్ఐ మండల నాయకులు పరిపూర్ణచారి, ఆవుల శ్రీనివాసరెడ్డి రావుల పవన్ పాల్గొన్నారు.

10న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-చింతపల్లి

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు . శనివారం మండలం మాల్ లో కేంద్రంలో బడ్జెట్ వ్యతిరేకిస్తూ 10న జరుగు హైదరాబాదులో ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఈ నెల 10న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆసంఘం జిల్లా నాయకులు వుడుగుడ్ల రాములు ,మాలు శాఖ కార్యదర్శి శిరీష, వాడ శీను, ఎస్ఎఫ్ఐ నాయకులు మాడగొని గని గిరి, జలాలు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీలో గజ్జి రవి చేరిక

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రంలో, దేశంలో ప్రజా ఉద్యమాలను చేస్తుందని, బలమైన విప్లవోద్యమాన్ని నిర్మాణం చేయాలంటే విప్లవ శ్రేణులందరు ఐక్యం కావాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం గతంలో విప్లవోద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన గజ్జి రవి న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, ఫాసిస్ట్ వైఖరిని ప్రమాదకరంగా ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకెఎం. ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు సైదులు, పిట్టల అనిల్, పి.సోమన్న పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్ భావనకు డాక్టరేట్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దేవరకొండ మండలం పడమటిపల్లి తండ కు చెందిన అన్నలూరి భావన అలియాస్ పాత్లావత్ బుజ్జి, గిరిజన బాలికలలో ప్రథమంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో హైస్కూలు బాలికల శిక్షణ, ఆటలలో మెరుగు పరచడం పై డాక్టరేట్ తీసుకున్నారు. ప్రస్తుతం మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ డీన్,ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్,ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.భావన గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు తీసుకొన్నారు.చిన్నతనం నుండి క్రీడలపై మక్కువ గల భావన తానే స్వయంగా పలు జాతీయక్రీడలలో పాల్గొనడమే కాకుండా తన 24ఏండ్ల సర్వీసులో దాదాపు 50 పైన తన విద్యార్థులను జాతీయక్రీడలకు1000 పైగా విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడలకు పంపి ప్రోత్సహించారు. తన డాక్టరేట్ పూర్తి చేయడంలో సహకరించిన తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు, గురువులకు, పాత్రికేయమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

యువత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

మంచి లాభాలతో వ్యాపార రంగంలో రాణించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో ప్రొప్రైటర్ మిర్యాల శ్రీనుగౌడ్, మీర్యాల గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస వాటర్ ప్యూరిఫైర్స్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం అంజన్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించే ఉద్దేశంతో ప్యూరీఫైర్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత చెడుమార్గంలో కాకుండా వ్యాపార రంగంలో రాణించాలన్నారు. ప్లాంట్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రొప్రైటర్లు మాట్లాడుతూ, ఏర్పాటుచేసిన నూతన ప్యూరిఫైర్స్ ప్లాంటు నందు జీరో డౌన్ పేమెంట్‌తో ప్రతినెలా ఈఎంఐ సౌకర్యంతో ప్యూరిఫైడ్‌ను కస్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏడాది గ్యారెంటీతో హోల్‌సేల్ అండ్ రిటైల్‌గా అమ్మబడుతుందని తెలియజేశారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కెఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్, అమరగాని కాశయ్యగౌడ్, బెల్లంకొండ గోవర్ధన్‌గౌడ్, కొండ ఉపేందర్‌గౌడ్,వేదశ్రీ వెంకటేశ్వర్లుగౌడ్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-చౌటుప్పల్

రెడ్డి సామాజిక వర్గంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై రెడ్డిసంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో శనివారం తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మతో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డిసామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్దిచెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, యానాల రాజశేఖర్‌రెడ్డి, పిసాటి రవికాంత్‌రెడ్డి, సుర్కంటి శంఖురెడ్డి, వెంకట్‌రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వయం అనుభవం కోసమే స్వపరిపాలనా దినోత్సవం

- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



నవతెలంగాణ-చండూరు

విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలనా దినోత్సవంను నిర్వహించినట్లు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో సీఎంగా మణిదీప్, ఉపముఖ్యమంత్రిగా గణేష్, విద్యాశాఖ మంత్రిగా అలకనంద, మంత్రులుగా జ్ఞానేశ్వర్, ఓం ప్రకాష్, శివప్రియ, అక్షిత, దివ్య, ప్రతిపక్ష నాయకులుగా వంశీ, ప్రదీప్, అజయ్, ఎమ్మెల్యేలుగా హరీష్, శివాని, దీపిక, కలెక్టర్‌గా నేహశ్రీ, జాయింట్ కలెక్టర్‌గా శివాని, ఆర్డీఓ గా కావ్య, మున్సిపల్ చైర్మెన్‌గా అమూల్య, డీఈవోగా భార్గవి, కారస్పాండెంటుగా శృతి, హెచ్ఎం గా పూజ వైష్ణవి, డైరెక్టర్స్ గా రేణుక, హన్సిక, దీక్షిత తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 45 వ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నిడమనూరు

ఫిబ్రవరి 17నుండి 18వరకు నల్గొండలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేకమైన విద్య రంగా సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. ఈ మాహసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు. ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివ అంజి వర్షిత్ నాగ శివాని శిరీష నందిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి అన్నారు. శనివారం పట్టణంలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీహెచ్‌సీలలో గర్భిణీలకు నార్మల్ డెలివరి చేయాలని సూచించారు. వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకునే విధంగా వైద్య సిబ్బంది వారిని చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శంకర్, నగేష్, సుచరిత, నిపుల్, సంజయ్, హెచ్‌వో ప్రభాకర్ పాల్గొన్నారు.

ఏఎస్ఐగా పదోన్నతి పొందిన ఖయ్యూంకు సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖయ్యూం ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. కాగా శనివారం వారు పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం టీఎంఆర్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖయ్యూం నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలంపల్లి శ్రీను, సిద్దెల రాంబాబు, చీమశ్రీను, పందిఏసు, బాల్గురిహుస్సేన్, కందులశ్రీను పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

నవతెలంగాణ-మునగాల

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీఓ దారా శ్రీనివాస్ తెలిపారు. శనివారం ముకుందాపురంలో ఇంటిపన్నుల వసూళ్ళను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఇంటి బిల్లులు చెల్లించాలని సూచించారు. పన్నుల చెల్లింపులో జాప్యం తగదని గుర్తుచేశారు. ఇంటి పన్ను చెల్లింపు ప్రతి ఒక్కరికి బాధ్యతన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరం ముగు స్తున్నందున ఇంటిపన్నులు నూటికి 100 శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం ఇంటి పన్నుల వసూళ్ల బిల్‌బుక్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల

గురవయ్య మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని జియంపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ యాదవ్ అన్నారు. శనివారం రెడ్డిగూడెంలో జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య యాదవ్‌తో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుమారులైన మన తెలంగాణ మండల రిపోర్టర్ లింగయ్య, చంద్రయ్య, సోమయ్య, వెంకన్నలను పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, దంతాలపల్లి మండల సీనియర్ నాయకులు ఆవుల సురేష్ యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరలో చిరు దుకాణాలకు నేడు స్థలాల కేటాయింపు

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరలో చిరుదుకాణాల నిర్వహణకు నేడు స్థలాలు కేటాయించేందుకు రసీదులు ఇవ్వనున్నట్లు వేలం పాట హక్కుదారులు మామిడి కిరణ్, పాల్వాయి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రసీదులు పొందినవారు మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లి 5వవార్డ్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. 11వ తేదీ అనంతరం వస్తే స్థలం ఇవ్వబడదని తెలిపారు. సమయానికి వచ్చి రసీదులు పొంది సహకరించాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు మామిడి కిరణ్ 9553998700, పాల్వాయి లక్ష్మణ్ 9550552070

అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం ఎస్ఐ వీరశేఖర్ ,ఎంఆర్ఓ అనిల్ కుమార్ , ఎంపిడిఓ మల్లీశ్వర్ ,ఎంఈఓ శ్రీనివాస్ అట్టహాసంగా ప్రారంభించారు. యువత పెడదారి పట్టకుండా"మిషన్ పరివర్తన్- యువతేజం" కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండలస్థాయి పోటీలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 2500, తృతీయ బహుమతి 1500 అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ,యువత ,క్రీడాకారులు పాల్గొన్నారు.

వెలిమినేడు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలలో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రతిరోజు మమ్మల్ని ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన అందించే క్రమంలో ఈరోజు మేము కూడా వారి పాత్రలో ఉండడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాస్, విజయలక్ష్మి, శ్రీధర్, వనజ, చంద్రకళ ,చైర్మన్ మేడి ఎల్లమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎనగంటితండా గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి బత్తుల విప్లవ్‌కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎనగండితండ గ్రామపంచాయతీ ఎన్నికల ఇన్‌చార్జిగా బత్తుల విప్లవ్ కుమార్‌గౌడ్‌ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియమించారు.శనివారం రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఎనగంటితండ గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ సందర్శించి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీలో స్థితిగతులను తెలుసుకొని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని ఇస్తున్నారా లేదా అని సందర్శించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు, అంగన్వాడి కేంద్రాలకు ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ లచ్చునాయక్,నాయకులు శంకర్‌నాయక్, నీలునాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి రవిగౌడ్ మలిగే మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలో శనివారం నకిరేకల్ శాసనసభ్యులు సతీమణి వేముల పుష్ప జన్మదినం సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు 100మందికి మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ గారి సతీమణి దూదిమెట్ల అండాలు గారు అన్నదానం చేయడం జరిగింది ఈ అన్నదాన కార్యక్రమం లో నార్కట్ పల్లి తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మట్టిపల్లి రాజు, మట్టపల్లి నాగరాజు, కంబాలపల్లి లింగస్వామి, ముక్కిరి మహేష్, జెనిగ ఐలయ్య, జెనిగ వెంకన్న,మట్టపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

10న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ, బడ్జెట్ కువ్యతిరేకంగా ఈనెల 10న ఇందిరాపార్క్ వద్ద జరుగు ధర్నాను రైతులు, కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాలతో జరిగిన సమావేశంలో చంద్రమౌళి మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా 2025 – 26 బడ్జెట్ ఉందని, ఈ బడ్జెట్ వలన పేదలకు ఒరిగేది ఏమీలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 10 న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం మండల నాయకులు ఎడ్ల రాములు, రవి, దుర్గయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోని పాల్తితండాలో శనివారం దుర్గా ఉపాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ అర్చకత్వంలో శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడావత్ ప్రతాప్ నాయక్, ఎర్రబాబు నాయక్, గణేష్ నాయక్, గోవింద్, శ్రీను, కోక్యా నాయిక్ కృష్ణ, ప్రసాద్, రాజు, చందు, లక్ష్మణ్, రాము, కృష్ణ, నారాయణదాసు వెంకటాచారి, గ్రామ ప్రజలు,పెద్దలు, పిల్లలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని గడియగౌరారం జెడ్పి స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహించాలని పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించారు.ప్రధానోపాధ్యాయులుగా సాయి వర్ధన్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రణతి, కలెక్టర్‌గా మహమూద్, స్కూల్ డైరెక్టర్ గా లక్ష్మి, విద్యాశాఖ మంత్రి కీర్తన, జిల్లా విద్యాశాఖ అధికారి నందిని, ఎమ్మెల్యే పి వంశీ, ఎంపీ గా నాని, ఆర్ జె డి కె.పూజ, మున్సిపల్ చైర్మన్ అశ్విని చీఫ్ సెక్రటరీ పి.అరుణ్, సీఈవో వరలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ సంజన, సర్పంచ్ వై .దివ్య పదవ తరగతి విద్యార్థులు అధికారులుగా, రాజకీయ ప్రతినిధులుగా వ్యవహరించడం జరిగింది .స్థానిక గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య గారు మెమెంటోలు అందించారు. వివిధ సబ్జెక్టులు బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు, పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశం, కె.కృష్ణారెడ్డి, వాణికుమారి, శ్రీలత,హేమ, ఎన్.వేంకటేశ్వర్లు,సుమలత, కృష్ణయ్య ,సువర్ణ,అన్నపూర్ణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా చేకూరి గణేష్

నవతెలంగాణ-చిట్యాల

సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి గణేష్‌ను ఎన్నుకున్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని హెూటల్ సవేరలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా స్థాయి సమావేశంలో గణేష్‌ను జిల్లా న్యాయ సలహాదారులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కొండ్ర మహేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ నెట్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని స్టేడియంలో నూతనంగా నిర్మించిన క్రికెట్ నెట్స్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, వాకర్సు పాల్గొన్నారు.

వేముల పుష్పకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప జన్మదిన సందర్భంగా శనివారం శివాలయ అర్చకులు భగవాన్ శర్మ వేద ఆశీర్వచనాలతో స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, శివాలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, బ్రహ్మణపురం సత్యనారాయణ, వేముల నరసింహ గడ్డం పశుపతి, సైదులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి పుష్ప కు శనివారం నార్కట్‌పల్లి మాజీ ఎంపీటీసీ రాధారపు విజయలక్ష్మి విశ్రాంత ఉపాధ్యాయులు చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త రాదారపు బిక్షపతి దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10వ తేదీన అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతున్నామని ఈ ధర్నాలో కార్మికులు, కర్షకులు,కూలీలు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం చెరుకు పెద్దులు కోరారు. శనివారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల కార్మికులకు, రైతులకు, కూలీలకు, దళితులకు, పూర్తిగా అన్యాయం జరిగిందని ఈ బడ్జెట్ పేదలబడ్జెట్ కాదని పెద్దోళ్ల బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జూ.యాదమ్మ, కుమ్మరి శంకర్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కల్లూరి కంఠమహేశ్వర్, కట్ట రామచంద్రం, బొల్లెద్దు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి

మండల మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సత్ప్రవర్తన కలిగి ఏకాగ్రతతో కష్టపడి చదవాలని సూచించారు. వింజమూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వింజమూరులో విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులు రివిజన్ చేసి మంచి మార్కులు సాధించి గమ్యం వైపు ప్రయాణించాలని అన్నారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు వాణి శ్రీలత వింజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఎం డి మొహమ్మద్దీన్ లక్ష్మీకుమారి ఫౌండేషన్ నెంబర్ ఆరికంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సంబరాలు

నవతెలంగాణ-చండూరు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 27 సంవత్సరాల తర్వాత గెలిచిన సందర్భంగా చండూరు మండల కేంద్రంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తదనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన చెప్పారని, దేశమంతటా బీజేపీ గాలి వీస్తోందని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బీజేపీ ని గెలిపించారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే అని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను,తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య నలపరాజు యాదగిరి,సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, భూతరాజు స్వామి, మన్నెం ప్రవీణ్, పులిజాల రవీందర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ యాదవ్, యువ మోర్చా జిల్లా నాయకులు వేముల పవన్, బూత్ అధ్యక్షులు నలపరాజు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సతీమణి పుష్ప జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా ఉద్దీపన పాఠశాలలో విద్యార్థుల నడుమ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచుపల్లి గంగాధరరావు, లింగాల వెంకన్న పాల్గొన్నారు.